

రంజాన్ వేళలు

ఇఫ్తార్
సా. 6:24 (బుధవారం)

సెహరీ
ఉ. 4:49 (గురువారం)

## చేనేతలకు 365 రోజుల పనే లక్ష్యం

2



18వ వసంతంలోకి..

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఎన్టీఆర్ - కృష్ణా

బుధవారం 26 మార్చి 2025

పేజీలు 8

### టౌన్ ప్లానింగ్‌లో పెచ్చుమీరుతున్న

# అవినీతి

- ఒక్కో ఏరియాలో ఒక్కో రేటు....
- లబ్బీపేట డింపుల్ బార్ రోడ్డులో లాడ్జి భవనంపై అక్రమ నిర్మాణంలో చేతులు మారిన లక్షలాది రూపాయలు
- ఏసీపీ మధ్యవర్తిత్వం.... బిగ్ సార్ ప్రసాదం హ్యాపీ





టౌన్ ప్లానింగ్‌లో అవినీతి పెచ్చుమీరుతోంది... ఒక్కో ఏరియాలో ఒక్కో రేటు పెడుతూ భవన యజమానులకు నరకం చూపిస్తున్నారు టౌన్ ప్లానింగ్ అధికారులు. తాజాగా బందర్ రోడ్డులోని డింపుల్ బార్ రోడ్డులో ఓ లాడ్జి భవనంపై అక్రమం నిర్మాణంలో లక్షలాది రూపాయలు చేతులు మారాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణాన్ని అపాల్సిన ఏసీపీ స్థాయి అధికారే బిగ్ డీల్ కుదిర్చి సిటీ ప్లానర్‌కు భారీగానే ముడుపులు సమర్పించారనే ప్రచారం జరుగుతుంది.

వివరాలు 2లో

(విజయవాడ కార్పొరేషన్, మార్చి 25, మేజర్ న్యూస్)

## వాడీవేడిగా వీఎంసీ కౌన్సిల్

- దోమలు, కుక్కల బెడదపై అధికారులను నిలదీసిన వైసీపీ, టీడీపీ కార్పొరేటర్లు
- కండ్రిక, పాయకాపురం సర్కిల్ రంగా పేరు పైనా చర్చ
- సింగినగర్‌లోని రోడ్డుకు బొండా ఉమా పేరు ప్రతిపాదన...
- విరుచుకుపడ్డ వైసీపీ కార్పొరేటర్లు
- ఐజీఎంసీ స్టేడియం శాప్‌కు అప్పగింతపై సానుకూల నిర్ణయం



విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ : విజయవాడ నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశం వాడీవేడిగా సాగింది. వైసీపీ,టీడీపీ కార్పొరేటర్ల మధ్య మాటల తూటాలు పేలాయి. కొన్ని అంశాలపై టీడీపీ కార్పొరేటర్లు వైసీపీని నిల దీస్తే మరికొన్ని అంశాల్లో వైసీపీ, టీడీపీ కలిసి అధికారులను సమస్యలపై ఏకిపారేశారు. ప్రధానంగా కండ్రిక.. పాయకాపురం సర్కిల్‌కు వంగవీటి మోహనరంగా పేరు పెట్టాలని సెంట్రల్ నియోజకరవర్గం ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వర రావు ప్రతి పాదించగా వైసీపీ, టీడీపీ కార్పొరేటర్ల మధ్య వాడీ వేడి చర్చ జరిగింది. మూడేళ్ళ క్రితమే

7

### సీఐకి కాసులిస్తే కేసులు

## తారుమారే...!

- బడా రాజకీయ నేతలతో పాటు మెండుగా ఉన్నతాధికారుల అండదండలు
- అనేక అక్రమ దందాలలో తనకంటూ ఫిక్స్‌డ్ షేర్
- సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఇకనైనా చర్యలు తీసుకోవాలని ఆకాంక్షిస్తున్న బాధితులు



జగ్గయ్యపేట, మార్చి 25, మేజర్ న్యూస్ : పేట సర్కిల్ ఇన్స్పెక్టర్‌కి కాసులు ఇస్తే కేసులు తారుమారు చేస్తారని నానుడి బాగా వినిపిస్తుంది. ఎందుకంటే గతంలో ఆయన సీపీ కార్యాలయంలో పనిచేశానని జిల్లా అధికారుల అండలు బడా రాజకీయ నాయకులతో బంధుత్వం కలిగి ఉన్నానని ప్రచారం చేసుకుంటూ ఈ ప్రాంతంలో

2లో

(మొదటిపేజీ తరువాయి)

## సీఐకి కాసులిస్తే కేసులు తారుమారే..!

అవినీతిపరులతో జత కలిసి అనేక అక్రమ దందాలు నిర్వహిస్తున్నారని ప్రజలు బాహాటంగా చర్చించుకుంటున్నారు. నియోజకవర్గం పరిధిలో ఉన్న నాలుగు పోలీస్ స్టేషన్ లను తన ఆధీనంలో ఉంచుకొని ఆ స్టేషన్ అధికారులను డమ్మీలుగా చేసి ప్రతి స్టేషన్ లో తన అనుచరు లను ఏర్పాటు చేసుకొని ఆ స్టేషన్ల పరిధి లో జరిగే క్రిమినల్ అయినా సివిలైన నాకు తెలియకుండా ఏమి జరగడానికి వీలు లేదని ఆదేశాలు ఇచ్చి ప్రతి కేసుకి ఒక రేటును అనధికారకంగా వసూలు చేయడం జరుగుతుంది. ఇటీవల వత్సవాయి మండలం డబ్బాకుపల్లి గ్రామంలో సుమారు 35 లక్షల రూపాయల చోరీ కేసు లో భారీ స్థాయిలో ముడుపులు తీసుకున్నట్లు సమాచారం. అంతేకాక వత్సవాయి గ్రామానికి చెందిన వికలాంగురాలకు ఉద్యోగం ఇప్పిస్తానని సుమారు 12 లక్షల రూపాయలు టోకరా పెట్టిన కేసులో కూడా అసలు ముద్దాయిలనుండి ముడుపులు తీసుకొని అమాయకులైన మహిళలను ఆ కేసులో ఇరికించేందుకు మహిళలపై దాడి చేయడం జరిగింది. ఆ వీడియోలను చిత్రీకరించిన పాత్రికేయులపై దౌర్జన్యం చేసి వీడియోలను డిలీట్ చేయించడం జరిగింది. ఇలా తన అవినీతిని ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెడతానని బెదిరిస్తూ అనేక అక్రమ దందాలు చేస్తూ ఉన్నారు. పెనుగంచిప్రోలు శ్రీ తిరుపతమ్మ అమ్మవారి తిరుణాళ్ళ సందర్భంగా జరిగిన ఘర్షణ కేవలం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏకపక్షంగా వ్యవహరించి అధికార పార్టీకి కొమ్ము కాయడం తన విధులను సక్రమంగా నిర్వహించ పోవడం వలనే ఘర్షణకు కారణమై అమాయకులైన యువకులపై అక్రమ కేసులు పెట్టడం జరిగిందని జిల్లాలో చర్చనీయంగా మారింది. అంతేగాక అమ్మవారి జాతరలో జెయింట్ వీల్ విరగడం వలన ఇద్దరు మృతి చెందిన కేసులో కాంట్రాక్టర్ ని తప్పించేందుకు భారీ మొత్తంలో ముడుపులు తీసుకొని కేసును తారుమారు చేసినట్లు సమాచారం. ఈ విధంగా తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ విధులను సక్రమంగా నిర్వహించకుండా కాసులకు కక్కుర్తి పడి కేసులను తారుమారు చేస్తూ అధికార పార్టీకి కొమ్ముకాస్తూ అమాయకులైన వారిపై అక్రమ కేసులను బనాయిస్తూ దందా నిర్వహిస్తున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ పై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# టౌన్ ప్లానింగ్‌లో పెచ్చుమీరుతున్న అవినీతి



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** దీపం ఉన్నప్పుడే ఇళ్ళు చక్కదిద్దుకోవాలన్న సామెతను నిజం చేస్తున్నారు టౌన్ ప్లానింగ్ అధికారులు. ఉద్యోగం ఉన్నప్పుడే నాలుగు రాళ్ళు వెనకేసుకోవాలన్న చందంగా అక్రమ నిర్మాణం కనబడిన చోటల్లా టౌన్ ప్లానింగ్ అధికారులే డీల్ మాట్లాడుతుండడం బెజవాడలో ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. అయితే తాజాగా సిటీ ప్లానర్ పై అవినీతి ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. నాలుగేళ్ళుగా బెజవాడలోనే సిటీ ప్లానర్‌గా విధులు నిర్వహిస్తుండడంతో నగరంలో ఎక్కడ అక్రమ నిర్మాణం జరిగినా ముడుపులు చెల్లించాల్సిందేనని కింది స్థాయి టౌన్ ప్లానింగ్ అధికారులకు హుకుం జారీ చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే తాజాగా సిటీ ప్లానర్ ట్రాన్స్ఫర్ అవుతారనే ప్రచారంతో అవినీతి తారా స్థాయికి చేరినట్లు ప్రచారం జరుగుతుంది. తాజాగా విజయవాడ బందర్ రోడ్డులోని డింపుల్ బార్ రోడ్డులో ఓ లాడ్జి భవనంపై అక్రమం నిర్మాణం జరుగుతుంది. అయితే ఆ అక్రమ నిర్మాణాన్ని ఆపాల్సిన టౌన్ ప్లానింగ్ ఏసిపి స్థాయి అధికారే ఆ బిల్డింగ్ యజమానితో లక్షల్లో డీల్ కుదుర్చుకున్నట్లు సమాచారం . అయితే ఆ డీల్‌లో సిటీ ప్లానర్‌కు భారీగా ముడుపులు అందాయనే అందుకే ఆ భవనంపై ఫిర్యాదులు అందినా పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే సదరు సిటీ ప్లానర్ వైసీపీ హయాంలో రావడంతో ప్రస్తుతం విజయవాడ నగర పాలక సంస్థలో వైసీపీ కార్పొరేటర్ల బలం ఎక్కువగా ఉండడంతో సదరు సీపీ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగేతుందని ప్రచారం జరుగుతుంది.

తాజాగా నగరంలో ఏదైనా ఫ్లోర్ నిర్మించాలంటే సదరు భవన యజమాని ప్లాన్ పెట్టుకుంటే సెట్ బ్యాక్స్ లేవు అవి లేవు ఇవి లేవు అంటూ భవన యజమానులకు చుక్కలు చూపిస్తారు బిల్డింగ్ ఇన్ స్పెక్టర్లు కాని ముడుపులు చెల్లిస్తే మాత్రం వచ్చిన వాటాల్లో పెద్ద సార్ కి ఇచ్చి మరీ పిర్యాదులు వచ్చినా బిల్డింగ్ జోలికి వెళ్ళడం లేదనేది బెజవాడలో ప్రతిఒక్క బిల్డర్ చెప్పుకొనే మాట. అలాగే బందర్ రోడ్డులోని బిల్డింగ్ వ్యవహారంలోనూ లక్షలాది రూపాయల చేతులు మారిన వ్యవహారంపై ఏసీబీకి ఫిర్యాదు చేసే యోచనలో బాధితులు ఉన్నట్లు సమాచారం. ఏదిఏమైనప్పటికీ బందర్ రోడ్డులోని అక్రమ నిర్మాణం వ్యవహారం మున్సిపల్ కమిషనర్ విచారణ జరిపిస్తే మరిన్ని వాస్తవాలు వెలుగులోకి వస్తాయనేది స్థానిక నివాసితుల వాదన. చూడాలి ఈ బిల్డింగ్ వ్యవహారంపై నగర పాలకసంస్థ కమిషనర్ ధ్యాన్ చంద్ర ఏ విధంగా స్పందిస్తారనేది.

**విజయవాడ కార్పొరేషన్‌లో జరుగుతున్న మరిన్ని అక్రమ నిర్మాణాలు..టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతి భాగోతంపై మరిన్ని కథనాలు రేపటి సంచికలో...**

# చేనేతలకు 365 రోజుల పనే లక్ష్యం





**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** నేతన్నలకు 365 రోజుల పాటు పని కల్పించడంతో పాటు చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ సదుపాయం కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకోసం మరిన్ని ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయనున్నామని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. నగరంలోని ఓ కల్యాణమండపంలో చేనేత వస్త్ర ప్రదర్శన, అమ్మకాల స్టాళ్లను మంగళవారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేకరులతో మాట్లాడారు. చేనేత వస్త్రాల అమ్మకాల కోసం రాష్ట్రంలోని అన్ని ప్రధాన నగరాల్లోనూ ఎగ్జిబిషన్లు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా రాబోయే ఉగాది సంబరాల నేపథ్యంలో విజయవాడలో చేనేత ఎగ్జిబిషన్ ను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ ఎగ్జిబిషన్ లో రాష్ట్రానికి చెందిన పొందూరు, ఉప్పాడ, అంగర, పులగర్త, బందరు, మంగళగిరిచీరలు, డ్రెస్ మెటీరియల్స్ చీరాల చీరలు, డ్రెస్ మెటీరియల్స్ వెంకటగిరి,ధర్మవరం మదనపల్లి ఏమిగనూరు, గద్వాల్, కంచిపురం, పోచంపల్లి శారీల స్టాళ్లతో పాటు తెలంగాణ, తమిళనాడు, పశ్చిమబెంగాల్, జమ్మూ కశ్మీర్, బీహార్, జార?ండ్, ఉత్తరప్రదేశ్ కు చెందిన నేతన్నలు 89 స్టాళ్లు ఏర్పాటు చేశారన్నారు. ఎగ్జిబిషన్ లో పాల్గొన్న నేతన్నలందరికీ ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పిస్తున్నామన్నారు.

**నేతన్నలకు ఇచ్చిన హామీల అమలు**

నేతన్నలకు 365 రోజుల పాటు పని కల్పించాలన్న లక్ష్యంతో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చేనేతలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని మంత్రి సవిత వెల్లడించారు. సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ హామీ ఇచ్చిన విధంగా మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేస్తున్నామన్నారు. నూలుపై 15 శాతం సబ్సిడీ అందజేస్తున్నామన్నారు. ఆధునిక పని ముట్లను 90 శాతం సబ్సిడీ చేనేతలకు సరఫరా చేస్తున్నామన్నారు. ముడి సరకులు కూడా సబ్సిడీపై అందజేస్తున్నామన్నారు. త్రిఫ్ట్ పథకంలో ప్రభుత్వం వాటాను 8 నుంచి 16 శాతానికి పెంచామన్నారు. గత ఏడాది 10 క్లస్టర్లు ఏర్పాటు చేశామన్నారు. జగన్ ప్రభుత్వం తొమ్మిది పర్యాయాలు విద్యుత్ ఛార్జీలు పెంచి, చేనేతలపై అధిక భారం మోపిందని మండిపడ్డారు.

**త్వరలో మరిన్ని ఎగ్జిబిషనన్లు**

చేనేత వస్త్రాలకు మరింత మార్కెట్ సదుపాయం కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగా రానున్న రోజుల్లో మరిన్ని ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయనున్నామని మంత్రి సవిత తెలిపారు. రాబోయే తెలుగు సంవత్సర పండగను దృష్ట్యా ప్రజలందరూ సంప్రదాయానికి ప్రాధాన్యమిస్తూ చేనేత వస్త్రాలు ధరించాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు.

**రోజూ మాకు పని దొరుకుతోంది : నేతన్నల హర్షం**

అనంతరం చేనేత వస్త్రాలు, హ్యాండీ క్రాఫ్ట్ స్టాళ్లను సందర్శించారు. ఏ రాష్ట్రం నుంచి వచ్చారు...ఏయే వస్త్రాలు అమ్మకాలకు పెట్టారు..? అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు చేనేత కార్మికులు... మంత్రి సవితతో మాట్లాడుతూ, తరుచూ ఎగ్జిబిషన్లు నిర్వహించడంపై ధన్యవాదాలు తెలిపారు. ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయడం వల్ల చేనేత వస్త్రాల అమ్మకాలు పెరిగాయని, రోజూ పని దొరుకుతోందని, దీంతో తమకు ఆదాయం పెరిగిందని స్టాళ్ల నిర్వాహకులు ఆనందం వెలిబుచ్చారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి తమకు మంచి రోజులు ప్రారంభమయ్యాయని నేతన్నలు ఆనందం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు వీరంకి వెంకట గురుమూర్తి, అబద్ధయ్య, పలువురు డైరెక్టర్లు, రాష్ట్ర చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి, జాయింట్ డైరెక్టర్ కన్నబాబు, ఆప్కో జీఎం రాజారావు, తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ వైద్య సేవలు అందించాలి

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ వైద్యశాలకు వచ్చిన రోగులకు ఉత్తమమైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ స్పష్టం చేశారు. మంగళవారం సాయంత్రం స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. అభివృద్ధి కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు ఉత్తమ సేవలు అందించాలని స్పష్టం చేశారు. సదరం శిబిరం సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు. ఇన్ పేషేంట్లకు అందించే ఆహారంపై ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు. అభివృద్ధి కమిటీ సభ్యులు కొల్లూరి వెంకటేశ్వరరావు, తుంగల వెంకటగిరి, బచ్చు కృష్ణకుమారిలు మాట్లాడుతూ ఆసుపత్రిలో డ్యూటీలో ఉన్న డాక్టర్ గురించి స్పష్టత ఇచ్చేందుకు ల్యాండ్ లైన్ ఫోన్ నెంబర్ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఆసుపత్రికి దాతలు ఇచ్చిన ఆక్సిజన్ సిలిండర్లు, కాన్సన్ట్రేటర్లు పూర్తి సంఖ్యలో లేవని సభ్యులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఆసుపత్రిలో వేసిన షెడ్డు కూడా కొందరు ఊడదీసుకుని పట్టుకుపోయినా సూపరింటెండెంట్ స్పందించలేదని వివరించారు. ఇలాంటి విషయాలపై సూపరింటెండెంట్ బాధ్యతగా వ్యవహరించాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఆసుపత్రికి ఇచ్చిన వితరణను కొద్ది రోజుల తరువాత పట్టుకొని పోవటం ఎంతవరకూ సమంజసం అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. దాతలు ఇచ్చిన సిలిండర్లు, కాన్సన్ట్రేటర్ల లెక్క తేల్చాలని, అవసరమైతే దర్యాప్తు చేయాలని స్పష్టం చేశారు. సమావేశంలో ఎంపీడీఓ మరియాదేవీ, పంచాయతీ ఈఓ అనిత, ఆసుపత్రి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏప్రిల్ 1 నుండి సదరం స్లాట్ లు పున:ప్రారంభం

**డా. ఎ. సిరి, ఐఏఎస్, డైరక్టర్, సెకండరీ హెల్త్ శాఖ**

**విజయవాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో సదరం స్లాట్ లు ఏప్రిల్ 1 నుండి తిరిగి ప్రారంభం అవుతాయని రాష్ట్ర సెకండరీ హెల్త్ శాఖ డైరక్టర్ డా. ఎ సిరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దివ్యాంగుల పెన్షనర్ల వెరిఫికేషన్ కారణంగా జనవరిలో విడుదల కావలసిన సదరం స్లాట్ లు నిలిపివేయబడ్డాయన్నారు. దివ్యాంగ సంఘాల విజ్ఞప్తుల మేరకు, వెరిఫికేషన్ తో పాటు స్లాట్‌లను తిరిగి ప్రారంభించి, అర్హులైన వారికి సర్టిఫికెట్లు అందజేస్తామని తెలిపారు. ఈ స్లాట్‌లు ఎంపిక చేసిన ఏరియా, జిల్లా, టీచింగ్ ఆసుపత్రులు/జీజీహెచ్‌లలో ప్రతి మంగళవారం అందుబాటులో ఉంటాయన్నారు. ఏప్రిల్ 1 నుండి ఈ సేవలు అందుబాటులోకి వస్తాయని వివరించారు.

# వేసవి నేపథ్యంలో ఏసీ డీల్స్ పై ఫ్లిప్‌కార్ట్ నూతన ప్రచారం




**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశ స్వదేశీ ఇ కామర్స్ ప్లాట్‌ఫామ్ అయిన ఫ్లిప్‌కార్ట్ తీవ్రమైన వేసవి వేడిని ఎదుర్కోవడానికి చమత్కారం, సాటిలేని ఆఫర్‌లను మిళితం చేసి 'ఏసి డీల్స్ సో గుడ్, ఇండియా రహేగా కూల్' అనే కొత్త ప్రచారాన్ని ప్రారంభించింది. 22 ఫీట్ ట్రైబల్ వరల్డ్‌వైడ్ ఆధ్వర్యంలో ఫ్లిప్‌కార్ట్ ప్రచారం రూపొందించినట్టు ఫ్లిప్‌కార్ట్ మీడియా విభాగ హెడ్ ప్రతీక్ శెట్టి అన్నారు. తెలిపారు. ఎయిర్ కండిషనర్లు, ఫ్యాన్లు, కూలర్లు వంటి చల్లదనపు పరిష్కారాలు వేసవి వేడి, చికాకుల నుండి ఉపశమనాన్ని ఎలా అందిస్తాయో ఈ ప్రచారం వెల్లడిస్తుందన్నారు. ఈ ప్రచారం మార్చి 26 నుంచి 31 వరకు జరిగే ఫ్లిప్‌కార్ట్ కూలింగ్ డేస్‌తో పాటుగా జరుగుతుందన్నారు. ఈ ప్రచారంలో భాగంగా రూ.26,490 నుండి ప్రారంభమయ్యే ఎయిర్ కండిషనర్లు, రూ.1,999 నుండి ప్రారంభమయ్యే విద్యుత్ ఆదా చేసే ఫ్యాన్‌లు రూ. 3,999 నుండి ప్రారంభమయ్యే కూలర్‌ల వంటి ఉత్పత్తులను అందిస్తున్నామన్నారు. "ఫ్లిప్‌కార్ట్ వద్ద, 'ఏసి డీల్స్ సో గుడ్, ఇండియా రహేగా కూల్' ప్రచారంతో ఫ్లిప్‌కార్ట్ కూలింగ్ డేస్ ద్వారా, దేశవ్యాప్తంగా గృహాలకు సరసమైన, విద్యుత్ ఆదా చేసే చల్లదనపు పరిష్కారాలను మరింత అందుబాటులోకి తీసుకురావాలని తాము లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ఆకర్షణీయమైన ఎక్స్ఛేంజ్ ఆఫర్‌లు, సౌకర్యవంతమైన చెల్లింపు అవకాశాలతో పాటు, అగ్ర శ్రేణి బ్రాండ్‌ల నుండి వచ్చిన విస్తృత శ్రేణి ఉత్పత్తులు, భారతీయ వినియోగదారుల మారుతున్న అవసరాలను తీరుస్తూ, విలువ ఆధారిత షాపింగ్ అనుభవాన్ని నిర్ధారిస్తుంది అని 22 ఫీట్ ట్రైబల్ వరల్డ్‌వైడ్‌కు చెందిన ఎన్‌సిడి విష్ణు శ్రీవాత్సవ్ తెలిపారు.

# నీట్ 4.0తో ప్రెప్‌ఇన్‌స్టా భాగస్వామ్యం



**విజయవాడ మేజర్ న్యూస్ :** ప్రముఖ ప్లేస్‌మెంట్ సన్నాహక వేదిక ప్రెప్‌ఇన్‌స్టా ఇప్పుడు ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్) 4.0 నేషనల్ ఎడ్యుకేషనల్ అలయన్స్ ఫర్ టెక్నాలజీ కార్యక్రమంలో భాగమైందని సంస్థ ప్రతినిధులు ప్రకటనలో తెలిపారు. ఈ భాగస్వామ్యం ద్వారా భారతీయ విద్యార్థులను పరిశ్రమకు కావాల్సిన నైపుణ్యాలు, పోటీతో కూడిన అంతర్జాతీయ ఉద్యోగ మార్కెట్‌కు సిద్ధం చేస్తుందన్నారు. దేశంలో సాంకేతిక విద్యను మార్చే ప్రెప్‌ఇన్‌స్టా కోర్సులు ఇప్పుడు నీట్ 4.0 పోర్టల్ ద్వారా పొందవచ్చన్నారు. 2019లో స్థాపించిన ప్రెప్‌ఇన్‌స్టా జనరేటివ్ ఏఐ, మెషిన్ లెర్నింగ్, క్లౌడ్ కంప్యూటింగ్, డేటా సైన్స్ వంటి అధిక డిమాండ్ ఉన్న రంగాలలో విద్యార్థుల నైపుణ్యాలు పెంపొందించడంపై దృష్టి పెడుతుందన్నారు. బిగ్ 4, ఫాంగ్ సహా అగ్రశ్రేణి ప్రపంచ కంపెనీలలో ప్లేస్‌మెంట్లు పొందడంలో విద్యార్థులకు ఈ కార్యక్రమాలు సాయపడతాయన్నారు. అంతే కాదు ప్రతి విద్యార్థి ప్లేస్‌మెంట్ ప్రక్రియ పూర్తిగా ట్రాక్ చేసేందుకు, వారి పనితీరు పర్యవేక్షించడానికి, అనుకూలమైన అసెస్‌మెంట్స్ నిర్వహించడానికి యస్‌ఏఏయస్ టూల్‌తో కాలేజీ మేనేజ్‌మెంట్‌కు ప్రెప్‌ఇన్‌స్టా సాయపడుతుందన్నారు. ప్రెప్‌ఇన్‌స్టా సహ-వ్యవస్థాపకుడు మనీష్ అగర్వాల్ మాట్లాడుతూ, ఏఐసీటిఈ, నీట్ కార్యక్రమంతో భాగస్వామ్యం భారతదేశంలో సాంకేతిక విద్య భవిష్యత్‌ను మార్చే దిశగా ఒక అడుగు వేసిందిన్నారు. కెరీర్‌కు కావాల్సిన నైపుణ్యాలకు తగ్గట్టుగా విద్యార్థులను సిద్ధం చేసి వేగంగా ఎదుగుతున్న ఉద్యోగ మార్కెట్‌లో వారికి ఉద్యోగాలు వచ్చేలా చూడటం మా వచ్చే ఆర్థిక సంవత్సరంలో తన నెట్‌వర్క్‌ను 250+ కాలేజీలకు విస్తరించాలన్నది ధ్యేయంగా పెట్టుకుందన్నారు. 2019లో విద్యా మంత్రిత్వ శాఖ ప్రారంభించిన నీట్ కార్యక్రమం, విద్యార్థులు ముఖ్యంగా ఆర్థికంగా, సామాజికంగా అణిచివేతకు గురయ్యే నేపథ్యం కలిగిన వారికి సాంకేతిక విద్యా పరిష్కారాలు చూపి వారి ఉపాధి అవకాశాలు పెంపొందించడంపై ప్రధానంగా దృష్టి సారించిందన్నారు.



## ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించేందుకు సూక్ష్మ రిజిస్ట్రేషన్లు

**గుడివాడ, మేజర్ న్యూస్ :** ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు వివిధ రాయితీలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తుందని ముడా చైర్మన్ మట్టా ప్రసాద్ తెలిపారు. మంగళవారం స్థానిక ఎన్జీవో హూమ్లో సూక్ష్మ చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు రిజిస్ట్రేషన్ పోర్టల్లో నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ మట్టా ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చిన్న తరహా పరిశ్రమలను ప్రోతాహించేందుకు ముందుకు రావడం జరిగిందన్నారు. పరిశ్రమలు నిర్వహించే వారికి వివిధ రుణ సదుపాయాలను సబ్సిడీల ద్వారా అందజేసేందుకు రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ తప్పనిసరన్నారు. ప్రతీ పారిశ్రామిక, వ్యాపార వేత్తలంతా వారి యూనిట్స్కు సంబంధించి సర్టిఫికెట్లు పొందలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమలు కేంద్రం జనరల్ మేనేజర్ ఆర్.వెంకట్రావు, ఎంపిడివో విష్ణుప్రసాద్, ఇండస్ట్రియల్ ప్రమోషన్ అధికారి మనోజ్, బిజెపి నాయకులు దొండపాటి శివాజీ, సిఐటియు పట్టణ కార్యదర్శి లక్ష్మణరావు, డిస్ట్రియాల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు అబ్దుల్ హమీద్, కార్యదర్శి అబ్దుల్ ఖుద్దూస్, తదితరులు పాల్గొన్నారు.

## 27న నాలుగు పంచాయతీలకు ఉప సర్పంచ్‌ల ఎన్నిక

**పమిడిముక్కల మార్చి 25 మేజర్ న్యూస్ :** మండల పరిధిలో నాలుగు గ్రామపంచాయతీలలో ఈనెల 27వ తేదీన ఉప సర్పంచ్‌ల ఎన్నికలు జరుగనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి డి.వెంకటేశ్వరరావు తెలిపారు. మండల పరిధిలోని తాడంకి, మంటాడ, అమీనపురం, ఫతేలంక గ్రామాలకు సంబంధించి ఉప సర్పంచ్ ఎన్నికలు జరుగుతాయన్నారు. ఎన్నికలకు సంబంధించి ఈ నాలుగు గ్రామపంచాయతీలకు రిటర్నింగ్ అధికారులను నియమించినట్లు తెలిపారు. పామర్రు, ఉయ్యూరు, పమిడిముక్కల, మొవ్వ మండలాల ఈవో ఆర్ డి లను ఈ పంచాయతీలకు ఎన్నికల అధికారులుగా నియమించినట్లు తెలిపారు. ఇప్పటికే గ్రామ పంచాయతీలలో 27వ తేదీ ఉదయం 11 గంటలకు ప్రత్యేక సమావేశం ఉన్నట్లుగా వార్డు సభ్యులందరికీ నోటీసులు జారీ చేసినట్లు ఆయన తెలిపారు

## ఏఏబిఎస్‌టిఏ దర్బార్‌లో 24వ రోజు ఇఫ్తార్ విందు



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** చీమలపాడు గ్రామంలో వేంచేసి ఉన్న సూఫీ మొహ మ్మద్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరి బాబా వారి దివ్య ఆశీస్సులతో జంపని లోని ఏ ఏ బి ఎస్ టి ఏ దర్బార్ పీఠాధిపతి అల్ ఖాద్రీయ అత ముహమ్మద్ నిజాముద్దీన్ నిజామీ షా తాజ్ ఖాదరి బాబా వారి ఆధ్వర్యంలో ప్రతిరోజు ఉపవాస దీక్షపరులకు 24వ రోజు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిజాం బాబా మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం నుండి నేటి వరకు 24 రోజులు ప్రతిరోజు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశామన్నారు. రంజాన్ నెల పూర్తి అయ్యే వరకు ప్రతిరోజు ఉపవాస దీక్షపరులతోపాటు వేలాది మందికి కుల మతాలకు అతీతంగా అందరికీ మహా దివ్య అన్న సమారాధన ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇంతటి మహా దివ్య అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహిస్తున్నామంటే కేవలం చీమలపాడు బాబా వారి ఆశీస్సులే అన్నారు. ప్రతిరోజు బాబా వారి కుటుంబ సభ్యులు పాల్గొని ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయటానికి ఎంతో కష్టపడి వంటావార్పు చేస్తున్నారు. వచ్చిన అతిథులకు ఎంతో ప్రేమతో ఆప్యాయతతో కడుపునిండా భోజనం పెడుతుంటారు. ఇదంతా అల్లా దయతో చీమలపాడు బాబా వారి ఆశీస్సులతో కొనసాగుతుందని నిజాం బాబా తెలిపారు. ఈ దర్బార్ లో వచ్చిన వారందరికీ కాదనకుండా కడుపునిండా భోజనం పెట్టి పంపిస్తుంటారు.

## ఏప్రిల్ మొదటి వారంలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** డీఎస్సీ మెగా నోటిఫికేషన్ ఏప్రిల్ మొదటి వారంలో విడుదల చేస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ల తో నిర్వహించిన సమావేశంలో ప్రకటన చేశారు. స్థానిక రాజీవ్ గాంధీ చౌక్ వద్ద సాయంత్రం కూటమి నేతలు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో డీఎస్సీ విద్యార్థులు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కూటమి ప్రభుత్వానికి అనుకూలంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, డీఎస్సీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్ ఎన్నికల నిమిత్తం ఓరియంటేషన్ ప్రోగ్రాం

### ఎన్టీఆర్ జిల్లా గ్రామ పంచాయతీ అధికారి లావణ్య కుమారి



**విజయవాడ మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ జిల్లా గ్రామ పంచాయతీ అధికారి లావణ్య కుమారి ఉప సర్పంచ్ ఎన్నికల నిమిత్తము ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈనెల 27వ తారీఖున జరగనున్న ఉప సర్పంచ్ ఎన్నికలు,జరుగు గ్రామ పంచాయితీల ప్రిసైడింగ్, అధికారులు, డివిజనల్ పంచాయతీ అధికారి హాజరై ఓరియంటేషన్ కార్యక్రమంలో, సూచనలు సలహాలు ఎలా నిర్వహించాలి అనే పలు అంశాలపై,డివిజనల్ పంచాయతీ అధికారి, జి ఎల్ ఎల్ వి ఎన్ రాఘవన్, జిల్లా పంచాయతీ అధికారి, సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది ఎన్టీఆర్ జిల్లాలో జి. కొండూరు మండలం కట్టుబడిపాలెం వత్సవాయి మండలం మంగొలు, ఇబ్రహీంపట్నం మండలం తుమ్మలపాలెం విజయవాడ రూరల్ మండలం, రామవరప్పాడు, ఉప సర్పంచ్ ఎన్నికలు ఈనెల 27వ తేదీన జరగనున్నాయని, జిల్లా పంచాయతీ అధికారి పి.లావణ్య కుమారి ప్రకటనలో తెలియజేశారు.

## గుంటూరులో ఆహార పంపిణీలో స్విగ్గీ రికార్డుల ద్వారా బోల్ట్ అపూర్వమైన వృద్ధి

**గుంటూరు మేజర్ న్యూస్ :** ప్రముఖ మార్గదర్శిక అన్ డిమాండ్ సౌలభ్య వేదిక స్విగ్గీ యొక్క వినియోగదారుల ప్రత్యేకమైన బోల్ట్ సేవలు గుంటూరులో గణనీయమైన వృద్ధిని సాధించినట్లు స్విగ్గీలోని ఫుడ్ మార్కెట్ ప్లేస్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ సిధార్థ్ భకూ తెలిపారు. స్విగ్గీ యొక్క శీఘ్ర ఆహార డెలివరీ సేవ బోల్ట్ గుంటూరు నగరంలో పెద్ద ఎత్తున వృద్ధిని నమోదు చేసిందన్నారు. నగరంలోని ప్రజలు ఆహార పంపిణీకి సంబంధించి నెల నెలకు ఆర్డర్ వృద్ధిని 15 శాతం బోల్ట్ సాధించిందన్నారు. ఫుడీస్ అల్పాహారం, భోజనం, స్నాక్స్, డిన్నర్, అర్ధరాత్రి కాటుతో విస్తరించి ఉన్న 5000 కి పైగా వస్తువుల నుండి ఎంచుకోవచ్చు అన్నారు. బోల్ట్ బై స్విగ్గీ 10 నిమిషాల్లో పంపిణీ చేసిన తాజా ఆహారాన్ని వాగ్దానం చేస్తుందని, ఇప్పటికే 50 శాతం గుంటూరు రెస్టారెంట్లు ఇప్పటికే బోల్ట్ లో భాగస్వామ్యం అయ్యాయన్నారు. అల్పాహారం, భోజనం, స్నాక్స్, విందు అర్ధరాత్రి కూడా అగ్ర వేగంతో పంపిణీ చేయబడిన అనేక వస్తువుల నుండి ఆహార పదార్థాలు ఎంచుకోవచ్చునని చెప్పారు. ముఖ్యంగా భోజన ఆర్డర్లు మొత్తం బోల్ట్ ఆర్డర్‌లలో 36 శాతం, తరువాత విందు 26 శాతం వద్ద ఉంటుందన్నారు. స్విగ్గీ యొక్క బోల్ట్ కేవలం వేగం గురించి మాత్రమే కాకుండా, రెస్టారెంట్లు ఆప్టిమైజ్ చేసిన వర్క్‌ఫ్లోలు, తగ్గిన వేచి ఉన్న సమయాలు పునరావృత ఆర్డర్‌లలో పెరుగుదలను చూస్తున్నాయని చెప్పారు. శ్రీ సనకర విలాస్, మౌర్యా రుచికరమైన ఆహారాలు, వైస్రాయ్ బిర్యానీ పాయింట్, అఖిల్ ఫుడ్ వరల్డ్, బౌల్ & బార్బెక్యూ, వి రాయల్ పార్క్ వంటి ప్రఖ్యాత బ్రాండ్లు బోల్ట్‌ను పెంచుతున్నాయన్నారు. మెత్తటి ఇడ్లిస్ అయినా, ఎప్పటికప్పుడు ప్రాచుర్యం పొందిన చికెన్ బిర్యానీ లేదా ప్రసిద్ధ బొబ్బట్లు అయినా, తాము గుంటూర్ నగరంలోని వినియోగదారులకు ప్రియమైన వంటలను మరింత ప్రాప్యత చేస్తున్నామన్నారు. బోల్ట్‌తో తన అనుభవం గురించి స్విగ్గీ చేత తన అనుభవం గురించి హోటల్ శ్రీ శంకర విలాస్ యజమాని వెంకటేశ్వరులు, వి రాయల్ పార్క్ యజమాని కిషోర్ స్విగ్గి బోల్ట్ సేవలు గురించి వివరించారు.

## ఏక మొత్తంలో పన్ను బకాయిలు చెల్లించినచో వడ్డీ పై 50% తగ్గింపు

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** పన్ను చెల్లింపు దారుల నుండి వచ్చిన విజ్ఞప్తుల మేరకు, పురపాలకసంఘాలలో పేరుకుపోయిన పన్ను బకాయిల వసూలు మెరుగుపరుచుటకు, ఆస్తి పున్ను, ఖాళీ స్థలాల పన్ను బకాయిలన్న 31.03.2025 లోపు ఒకేసారి ఏక మొత్తంలో చెల్లింపులు చేసినట్లయితే, వడ్డీ పై 50 % రాయితీని కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ నెం 46, తేదీ: 25.03.2025 న ఉత్తర్వులు జారీ చేసిందని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఆస్తి, ఖాళీ స్థలాల పన్ను బకాయిలున్న అనగా ఈ ఆర్థిక సంవత్సరం వరకు ఉన్న బకాయిలు, ఈ ఆర్థిక సంవత్సరం పన్ను బకాయిల, 50% వడ్డీతో 31.03.2025 లోపు, ఒకేసారి ఏక మొత్తంలో చెల్లించినచో మిగతా 50% వడ్డీ రాయితీని పొందవచ్చన్నారు. ఈ సదుపాయం ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికే మొత్తం వడ్డీ తో కట్టిన వారందరికీ కూడా వర్తిస్తుందని, సదరు 50 % వడ్డీ రాబోవు ఆర్థిక సంవత్సర పన్నులకు జమకాబడుతుందని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం వీఎంసీ పరిధిలో గల 13 క్యాష్ కౌంటర్లలలో మూడు జోనల్ కార్యాలయంలో ఉన్న ఆరు క్యాష్ కౌంటర్లను ఉదయం 8:00 నుండి సాయంత్రం 8 గంటల వరకు మార్చ్ 31, 2025 వరుకు, జోనల్ కార్యాలయేతర క్యాష్ కౌంటర్లు ఉదయం 9:00 నుండి సాయంత్రం 6 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉంటాని తెలిపారు. కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని కమిషనర్ కోరారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన వ్యక్తులుకు జరిమానా

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** 5వ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం 14 కేసులలో మద్యం సేవించి వాహనాలు నడిపే చోదకులను సంబంధిత 6వ అడిషనల్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కోర్ట్‌లో మంగళవారం ప్రవేశపెట్టగా, న్యాయమూర్తి లెనిన్ బాబు 3గురు కు ఒక్కొక్కరికి రూ.15,000లు చొప్పున, 11మందికి ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున మొత్తం 14 మందికి జరిమానా విధించారు.

## ఇంటి పన్నులకు 50 శాతం వడ్డీ రాయితీ

### కమిషనర్ రమణ బాబు



**నందిగామ, మార్చ్ 25, మేజర్ న్యూస్ :** పట్టణ ప్రజలకు పురపాలక సంఘం వారి గొప్ప శుభవార్త తెలిపినట్టు కమిషనర్ రమణబాబు తెలిపారు. వడ్డీ రాయితీ జి.ఓ.యం.యస్. నెం. 46, తేదీ. 25.03.2025న గల రాష్ట్ర ప్రభుత్వం వారు తమ ఉత్తర్వులలో 2024-25 ఆర్థిక సంవత్సరం యొక్క ఆస్థి పన్ను (భవనాలు, ఖాళీ స్థలం పన్నులు) ఏకమొత్తముగా అనగా ది.31.03.2025 లోపు చెల్లించిన వారికి ఆస్థి పన్ను బకాయిల పై 50% వడ్డీ మినహాయింపు కల్పించినది. ఆదేవిధముగా ఇప్పటికే వడ్డీతో ఏకమొత్తములో పన్ను చెల్లింపులు చేసియున్న బకాయిదారులు వారు చెల్లించిన వడ్డీని 2025-26 ఆర్థిక సంవత్సరం యొక్క డిమాండ్ పై సర్దుబాటు చేయబడులాగున ఆదేశములు జారీచేసియున్నారు. కావున పట్టణ ప్రజలు ఈ గొప్ప సదావకాశమును వినియోగించుకొని మార్చి 31 అనగా ఈ నెలాఖరులోగా ఆస్థి పన్ను (భవనాలు, ఖాళీ స్థలం పన్నులు) ఏకమొత్తముగా చెల్లించి వడ్డీ రాయితీ పొందవలసినదిగా తెలియజేయడమైనది. అదేవిధముగా నీటి కుళాయి పన్నులు కూడా చెల్లించవలసినదిగా కోరడమైనది.ప్రభుత్వ శెలవు దినములలో కూడా నందిగామ పురపాలక సంఘ కార్యాలయములలో గల పురసేవ కౌంటర్ నందు అన్నిరకముల పన్నులు కట్టించుకొనబడును. పన్నులు కట్టించుకొను వేళలు ఉదయం ఎన్ని గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు,కావున పట్టణ ప్రజలు ఈ సువర్ణ అవకాశమును సద్వినియోగ పరుచుకొనవలసినదిగా కోరడమైనది.సకాలములో పన్నులు చెల్లించి నందిగామ పట్టణ అభివృద్ధికి సహకరించవలసినదిగా కోరారు.

## గ్రామాల అభివృద్ధి ధ్యేయం



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** మండలంలోని 21 పంచాయతీలలో విజయవాడ పార్లమెంట్ సభ్యులుకేశినేని శివనాద్ చిన్నిసారధ్యంలో తిరువూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాసరావు సహకారంతో ఎన్ ఐ ఆర్ డి టీం కోఆర్డినేటర్ సంజయ్ వర్మ కోఆర్డినేషన్లో ఏ కొండూరు మండలం పార్టీ ప్రెసిడెంట్ గద్దీ కృష్ణారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ అలవల రమేష్ రెడ్డి, రైతు సంఘం ఉపాధ్యక్షులు పిన్నమనేని శ్రీనివాసరావు, పోలిశెట్టిపాడు పార్టీ సీనియర్ నాయకులు ప్రసాద్ రెడ్డి, ఎన్ ఐ ఆర్ డి టీమ్ అందరూ కలిసి ఏ కొండూరు మండల ఎంపీడీవో కు 21 పంచాయతీలలో ఉన్న బరియల్ గ్రౌండ్ అభివృద్ధి కోసం, రహదారికి ప్రహరీ గోడలకు అలాగే సిమెంట్ రోడ్ల గురించి డొంక రోడ్ల అభివృద్ధి గురించి వినతి పత్రం అందజేశారు. అలాగే మండల తహసిల్దార్ కు గ్రామంలోని చెరువుల పూడిక తీత,, గ్రామస్తులకు మట్టి సమస్య, పెండింగ్లో ఉన్న సిసి రోడ్లకు గ్రావెల్ సమస్య గురించి, పెండింగ్లోల ఉన్న పాస్ పుస్తకాల గురించి, సర్వే నెంబర్ల సమస్య గురించి వినతిపత్రం అందజేయడం జరిగింది. అలాగే కంభంపాడు లోని సబ్ స్టేషన్ లో ఏ కొండూరు మండలం ఏఈకి గ్రామాలలోని వీధి స్తంభాలు, రైతుల మోటార్ సర్వీసుల గూర్చి వినతి పత్రాలు అందజేశారు.

## గ్రామైక్య సంఘాల వీవోఏలకు శిక్షణ తరగతులు



**పమిడిముక్కల మార్చి 25 మేజర్ న్యూస్ :** పమిడిముక్కల మండల మహిళా సమైక్య కార్యాలయంలో లోకాస్ యాప్ ద్వారా గ్రామ సంఘములో పని చేస్తున్న వివోఏలకు మంగళవారం శిక్షణ కార్యక్రమంలో నిర్వహించారు. ఈ శిక్షణలో భాగంగా స్వయం సహాయక సంఘ సభ్యులు యొక్క వ్యక్తిగత వివరాలు బ్యాంకు లోన్ వివరాలు డేటా ఎంటర్ చేయడం జరుగుతుందని, డేటా ఎంట్రీ లో భాగంగా ఏమైనా పొరపాట్లు ఉంటే సరిదిద్దుకోవటానికి ఒక అవకాశం ఇచ్చారని ఏపిఎం డి వెంకటేశ్వర్లు తెలిపారు. దీనివల్ల సంఘ సభ్యులు తమ బేసిక్ డేటా ద్వారా ప్రతినెల లోకోస్ యాప్ ద్వారా వారి వారి పొదుపు వివరాలు, లోను వివరాలు, వారి జీవనోపాదుల వివరాలు, వారి ఆర్థిక వివరాలు అన్నీ కూడా లోకోస్ యాప్ ద్వారా ప్రతి నెల తెలుసుకోవచ్చునన్నారు. సంఘము యొక్క స్థితిగతులు తెలుసుకోవచ్చునని, ఇలా చేయటం వల్ల సంఘం మీద సభ్యులకు నమ్మకం పెరుగుతుందని, ఎలాంటి అవకతవకలు జరక్కుండా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వెలుగు ఎల్ సి బిక్షమయ్య, శశి కుమార్, లక్ష్మణరాజు, ఎంఎస్, సీసీ లు గ్రామ సంఘం వివోఏలు పాల్గొన్నారు.

# రైల్వే గేట్ల వద్ద ఆర్&బీ నిర్మాణ పనులకు సాంకేతిక అనుమతులు మంజూరు

### ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



**గుడివాడ, మేజర్ న్యూస్ :** గుడివాడలో ఆర్అండ్బీ నిర్మాణ పనులు వేగంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలిపారు. రాజేంద్రనగర్లోని ఎమ్మెల్యే రాము స్వగృహంలో జాతీయ రహదారుల అథారిటీ అధికారులతో నియోజకవర్గంలోని ఆర్అండ్బీ నిర్మాణ పనులపై ఎమ్మెల్యే రాము మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గుడివాడ పట్టణంలోని ప్రధాన రహదారుల అభివృద్ధి పనులపైన కూడా ఆరా తీశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ పరిధిలో జరుగుతున్న రైల్వే గేట్ల నిర్మాణ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు. రైల్వే గేట్ల ప్రాంతంలో ఆ శాఖ అనుమతులు రాకపోవడంతో నిర్మాణ పనులు ఇప్పటివరకు ప్రారంభం కాలేదన్నారు. రైల్వేశాఖ నుండి సాంకేతిక అనుమతులు ఇటీవల వచ్చాయని, ఇతర అనుమతుల మంజూరుకు కృషి చేస్తున్నామన్నారు.

ప్రధానంగా గేట్లపై బ్రిడ్జి నిర్మాణ పనులు మొదలు పెట్టిన తర్వాత అత్యధిక రోజులు గేట్లు మూయాల్సి వస్తుందని, గేట్ల మూసి ఉంచే రోజులను తగ్గించడమే కాక, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. 216 జాతీయ రహదారి అందుబాటులోకి రానుందన్నారు. అండర్ పాస్ నిర్మాణ పనులు కూడా త్వరగతిన మొదలెట్టి పూర్తిచేస్తామన్నారు. ఆర్అండ్బీ నిర్మాణం పూర్తి కావడానికి ఉన్న అడ్డంకులను ఒక్కొక్కటిగా అధిగమిస్తూ వేగవంతంగా నిర్మాణ పనులు జరిగేలా అన్ని విధాలుగా ప్రయత్నిస్తున్నట్టు ఎమ్మెల్యే వివరించారు. గుడివాడ బస్టాండ్ సెంటర్ నుండి వాసవి చౌక్, మార్కెట్ సెంటర్, బంటుమిల్లి రోడ్డు మీదుగా బైపాస్ రోడ్డు వరకు రోడ్డుకు ఇరువైపులా ఫుట్ పాత్పై టైయిలింగ్ ఏర్పాటు పనులు, ఐఎంఏ రహదారి అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభమవుతాయన్నారు. ఈ సమావేశంలో నేషనల్ హైవే ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.సంజీవ రాయుడు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి.శరత్ చంద్ర, ప్రాజెక్టు మేనేజర్ ఎన్, శ్రీనివాస్, టీం లీడర్ దివాకర్, రెసిడెన్ట్ ఇంజనీర్ బి. నిరంజన్రావు, వల్లభనేని కన్స్ట్రక్షన్స్ ఎండి వి.వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు పెద్ద శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# మోడరన్ ఫిష్ మార్కెట్, వృద్ధాశ్రయంలో అన్ని వసతులు కల్పించండి






**విజయవాడ కార్పొరేషన్,మేజర్ న్యూస్ :** మోడ్రన్ ఫిష్ మార్కెట్ వృద్ధాశ్రయంలో వసతులన్నీ కల్పించాలన్నారు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర. మంగళవారం ఉదయం తన పర్యటనలో భాగంగా ప్రకాష్ నగర్ లో గల మోడ్రన్ ఫిష్ మార్కెట్, రాజీవ్ నగర్ లో గల వృద్ధాశ్రమాన్ని, అజిత్ సింగ్ నగర్ లో గల అన్నా క్యాంటీన్ ను పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మోడ్రన్ ఫిష్ మార్కెట్లో వ్యాపారస్తులకు ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా విజయవాడ నగరపాలక సంస్థ వారు కల్పించే సౌకర్యాలని కల్పించాలని నీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని అన్నారు. తదుపరి రాజీవ్ నగర్లో గల వృద్ధాశ్రమాన్ని పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆశ్రమంలో ఉండే వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా మరమతులన్నీ త్వరితగతిన చేయాలని అధికారులను ఆదేశించారు. తదుపరి అజిత్ సింగ్ నగర్ లో గల అన్న క్యాంటీన్ ను పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఆహారం కోసం వచ్చే ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని, తాగునీటి సరఫరా వాడుకునేటి సరఫరా ప్రతినిత్యం ఉండాలని, పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని ప్రజల అభిప్రాయాలను కనుక్కొని ఎప్పటికప్పుడు ఎటువంటి లోపాలున్న వెంటనే సరిదిద్దుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ఇంచార్జ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


# హెచ్సీఎల్తో కలిసి సేవలు అందించడం పేద కుటుంబాలకు ప్రయోజనకరం




**గన్నవరం, మార్చి 25, మేజర్ న్యూస్ :** హెచ్ సి ఎల్ ఫౌండేషన్, వాసవ్య మహిళా మండలి ఆధ్వర్యంలో మంగళవారం గన్నవరం తహసీసిల్దార్ కార్యాలయంలో కుట్టు మిషన్లను పంపిణీ చేశారు, టైలరింగ్ శిక్షణ పూర్తి చేసిన మహిళలకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా వాసవ్య మహిళా మండలి అధ్యక్షురాలు డాక్టర్ బి కీర్తి మాట్లాడుతూ..మహిళా సాధికారత, ఆర్థికంగా స్వతంత్రంగా ఉండటానికి మహిళలకు టైలరింగ్ మిషన్లతోపాటు మహిళలు ఆర్థికంగా ఎదగాలని అక్షరాస్యత పై పలు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హెచ్ సి ఎల్ టెక్నాలజీ అడ్మిన్ శ్రీనివాస రావు మాట్లాడుతూ హెచ్ సి ఎల్ మహిళా సాధికారత కోసం మాత్రమే కాకుండా, చదువు మానేసిన విద్యార్థులకు సాఫ్ట్వేర్పై శిక్షణలను కూడా అందిస్తోంది అని అన్నారు. సీనియర్ మేనేజర్ జాషువా, డిప్యూటీ మేనేజర్ బి.శ్రీనివాసులు మాట్లాడుతు, ఈ కోర్సుల ద్వార మహిళలు సాధికరత పొందాలని, జీవన ప్రమాణాలను పెంచుకోని, వ్యవస్థాపకులుగా మారాలనీ సూచించారు.ఈ నైపుణ్యాలతో పాటు ప్రభుత్వం నుండి ప్రభుత్వ పథకాలను అందించడం ద్వారా మహిళలు మరింత ప్రయోజనం పొందుతారు అని అన్నారు. హెచ్ సి ఎల్ ఫౌండేషన్ వాసవ్య మహిళా మండలితో భాగస్వామిగా ఉన్నందుకు సంతోషంగా ఉంది అన్నారు. గన్నవరం ఎంఆర్ఓ కె.శివయ్య మాట్లాడుతూ.. మేము ప్రభుత్వం నుండి విభిన్న సేవలను అందిస్తున్నాము, వాసవ్య మహిళా మండలి, హెచ్ సి ఎల్ తో కలిసి సేవలు అందించడం పేద కుటుంబాలకు మరింత ప్రయోజనకరంగా ఉంటుంది అని అన్నారు. గన్నవరం తాసిల్దార్ కార్యాలయం పైకప్పు పునర్నిర్మాణం కొరకు వాసవ్య మహిళా మండలితో కలిసి హెచ్ సి ఎల్ ఫౌండేషన్ వారు 6 లక్షల రూపాయల విరాళం ఇచ్చినట్లు తెలిపారు. హెచ్ సి ఎల్, వాసవ్య మహిళా మండలితో సహకారం భవిష్యత్తులో సమాజానికి మరింత ప్రయోజనకరంగా ఉంటుంది అన్నారు. హెచ్ సి ఎల్ హరిత్ ప్రోగ్రామ్ మేనేజర్ మార్షల్ మట్లాడుతూ.. ప్రతి కార్యక్రమం విజయవంతం కావడానికి హెచ్సిఎల్ టెక్నాలజీస్, హెచ్సిఎల్ ఫౌండేషన్, ప్రభుత్వ, ప్రభుత్వేతర రంగాలు, ప్రజలు భాగస్వాములు కావడం విశేషం అన్నారు. కుట్టు మిషను చక్రం లానే మహిళలు తమ ఇంటి చక్రాన్ని కూడా విజయవంతంగా నడపాలని అన్నారు. ఈ కార్యక్రమములో గన్నవరం సర్పంచ్ ఎన్.సౌజన్య, వాసవ్య మహిళా మండలి కార్యకర్తలు, టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్ ట్రైనీలు, హెచ్ సి ఎల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి మహిళ తనను తను రక్షించుకునే ఆయుధంగా మారాలి










**కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు**

**నేరాలను అరికట్టేందుకు కృష్ణాజిల్లా పోలీస్ యంత్రాంగం నిరంతరం సిద్ధంగా ఉంటుంది**

**అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వి.వి.నాయుడు**


**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు,ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో గల స్పందన సమావేశ మందిరంలో మహిళల చిన్నారులపై నేరాల నియంత్రణ కై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించగా, ఈ కార్యక్రమానికి అడిషనల్ అడ్మిన్ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం సమాజంలో నానాటికి పెరుగుతున్న మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలను నియంత్రించడంలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఎంత మేర ఉంది, అలాగే వారికి రక్షణ కల్పించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, చిన్నతనం నుండి బాల బాలికలను సరైన రీతిలో పెంచినప్పుడే సమాజంలో జరిగే నేరాలను నియంత్రించగలమని, అలాగే చిన్నారులపై జరిగే అఘాయిత్యాలను, బాల్యవివాహాలను నిర్మూలించడంలో ప్రతి ఒక్కరూ ప్రత్యేక పాత్ర పోషించవలసిన బాధ్యత ఉందని అనుభవజ్ఞులైన నిపుణులచే కూలంకషంగా వివరించారు.సామాజిక మాధ్యమాలు అనేవి సమాచార సేకరణకు, భావవ్యక్తీకరణకు ఉపయోగకరంగా ఉంటున్నాయి. కానీ కొంతమంది ఆకతాయిలు ఫోటోలను మార్ఫింగ్ చేయడం, అసభ్యకరమైన, అసత్యమైన సమాచారాన్ని ప్రచారం చేస్తూ ఇతరుల మనోభావాలను దెబ్బతీసేలా ప్రవర్తిస్తున్నారు.మహిళలు, చిన్నారులు, యువతులు ఏదైనా వ్యక్తిగత సమాచారాన్ని షేర్ చేసే సమయంలో గోప్యత ముఖ్యమని, అనవసర విషయాలను షేర్ చేస్తూ సమస్యలను కొని తెచ్చుకోవద్దని, తెలియని వ్యక్తుల నుండి వచ్చే ఫ్రెండ్ రిక్వెస్ట్ లను యాక్సెప్ట్ చేసి ప్రమాదాల బారిన పడవద్దని తెలియజేశారు.ఏదైనా అనుమానకర పరిస్థితులు ఎదురైతే తక్షణమే పోలీస్ వారి సహాయాన్ని పొందడం, హెల్ప్ లైన్ నెంబర్లు అయిన 181,121,1098, వంటి వాటికి కాల్ చేసి తక్షణ రక్షణను పొందవచ్చు.అంతేకాక ప్రతి ఒక్కరి మొబైల్ ఫోన్లో శక్తి ఆప్ ను డౌన్లోడ్ చేసుకొని దాని ద్వారా పోలీస్ వారి యొక్క వివిధ రకాలైన సేవలను పొందవచ్చు. ఈ శక్తి ఆప్ మీ వెంట ఉంటే కనపడని ఖాకీ మీకు కంటికి రెప్పలా కాపలా ఉన్నట్లే అని తెలిపారు. ప్రేమ పేరుతో ఎంతో మంది యువతులను ప్రలోభానికి గురిచేసి వారిపై అఘాయిత్యాలకు పాల్పడడమే కాక, వారిని విక్రయించే అసాంఘిక శక్తులు సమాజంలో ఉన్నాయి. కాబట్టి ప్రతి ఒక్కరూ చదువుకొని బంగారు భవిష్యత్తును అందుకోవడానికి కృషి చేయాలే గాని, ప్రేమ వలలో చిక్కుకోవద్దని సూచించారు. గంజాయి మాదకద్రవ్యాలు వంటివి వినియోగించిన, విక్రయించిన, రవాణా చేసిన అటువంటి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. కనుక అటువంటి వాటి జోలికి వెళ్లకుండా మంచి మార్గంలో పయనించాలని సూచించారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను బడికి పంపిస్తున్నాం కదా, చదువుకుంటున్నారు, వస్తున్నారు అని వదిలేయకుండా ఎప్పటికప్పుడు వారి యొక్క కదలికలపై పరిశీలన అవసరం. వారి స్నేహితులెవరు, ఇతరులతో వారు ఏ విధంగా మెలుగుతున్నది వారి యొక్క ప్రవర్తన, మొదలైనవి ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వారితో స్నేహపూర్వకంగా ఉన్నప్పుడే నేర ప్రవృత్తికి అలవాటు పడకుండా కాపాడుకోగలం. ఏ సమస్య ఎదురైనా తల్లిదండ్రులకు, స్నేహితులకు స్వేచ్ఛగా చెప్పుకునే అవకాశం మన పిల్లలకు మనం కల్పించాలి. అలాంటి వాతావరణం కల్పించినప్పుడే సమస్యను మొదటిలోనే నిలువరించగలుగుతాం... ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ నేడు సమాజంలో మహిళలు అనేక రకాలైన సవాల్‌ను ఎదుర్కొంటున్నారు. మహిళలపై ఏదైనా అనుకోని దాడి జరిగితే తమను తాము రక్షించుకోవడం చాలా అవసరం. ఇందుకోసం ప్రతి ఒక్కరు స్వీయ రక్షణను అలవాటు చేసుకోవాలి. నేరం జరిగిన తర్వాత బాధపడే కన్నా నేరం జరిగే అవకాశాలను మన చుట్టూరానివ్వకుండా చూసుకోవడం ప్రధానమని, ప్రమాదం పొంచి ఉందని తెలుసుకోగలిగే నేర్పు ప్రతి ఒక్క ఆడపిల్ల అలవర్చుకోవాలని తెలిపారు. తక్షణ రక్షణ పొందడం కోసం మీ యొక్క మొబైల్ ఫోన్లో తప్పకుండా శక్తి ఆప్పు డౌన్లోడ్ చేసుకొని, దాని ద్వారా రక్షణను పొందటం మరింత సులువని తెలిపారు. అంతేకాక మీ సమాచారం గోప్యంగా ఉంచడమే కాక మీ సమస్యను పరిష్కరించడంలో పోలీసు వారు ఎల్లవేళలా ముందుంటారని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా నేర్చుకున్న మంచి విషయాలను మీ జీవితానికి అనువదించుకుంటూ, మంచి బాటలో పయనిస్తూ, ఆకతాయిల ఆటలకు కళ్లెం వేస్తూ,ప్రేమ పేరుతో ఎలాంటి వంచనకు గురికాకుండా అందరికీ ఆదర్శంగా నిలవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వాస వెంకటేశ్వర్ రావు, సీడబ్ల్యూసీ చైర్పర్సన్ కే.సువార్త,ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్. రాణి, సీ డీ పీ ఓ మౌనిష, వన్ స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అర్చిష్మ,అంగన్వాడి టీచర్లు మహిళా పోలీసులు, ఎన్ జి ఓ లు, పోలీస్ అధికారులు, పాఠశాల, కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.





# ఎస్సీల సంక్షేమం కోసం రూ.341 కోట్ల బడ్జెట్

## రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ చైర్పర్సన్ ఉండవల్లి శ్రీదేవి





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఎస్. సీ.ల సంక్షేమం కోసం ఎస్.సి. సబ్ ప్లాన్ నిధులు 341 కోట్ల రూపాయల బడ్జెట్ను కేటాయించిందని, వచ్చే ఏప్రిల్ మాసం మొదటి వారంలో వివిధ పథకాలు ప్రకటిస్తామని రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ చైర్పర్సన్ ఉండవల్లి శ్రీదేవి వెల్లడించారు. మంగళవారం మధ్యాహ్నం వారు తొలిసారిగా మచిలీపట్నం ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంకు చేరుకోగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ షాహిద్ బాబు వారీ కార్యాలయపు సిబ్బంది, ఎస్.సి. సంఘాల నాయకులు ఘనంగా స్వాగతం పలికి మర్యాద పూర్వకంగా పూల మొక్కలు అందజేసి శాలువలతో సన్మానించారు. తొలుత చైర్పర్సన్ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జోహార్ అంబేద్కర్,బాబు జగ్జీవన్ రాం అంటూ నినాదాలు చేశారు అనంతరం చైర్పర్సన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వారి కార్యాలయం సిబ్బందితో సమావేశమై ఎస్సీ కార్పొరేషన్ కార్యకలాపాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తదనంతరం చైర్పర్సన్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ కులాల సంక్షేమం కోసం ముఖ్యంగా విద్య, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అనేక పథకాలను అమలు చేయనుందన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భావజాలంతో షెడ్యూల్ కులాల వారిని ఆర్థికంగా సామాజికంగా ఎదిగేందుకు అన్ని విధాలా కృషి చేస్తామన్నారు. కృష్ణాజిల్లాలో షాపింగ్ కాంప్లెక్స్‌లో ఉన్నతి పథకం భూమి కొనుగోలు పథకం తదితర పథకాల స్థితిగతులను తెలుసుకునేందుకు వచ్చామన్నారు గత ఐదేళ్లలో ఎస్. సి. సబ్ ప్లాన్ నిధులు ఏమీ లేవని అవి పక్కదారి పట్టి, ఎలాంటి సబ్సిడీ పథకాలు అమలు కాలేదన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఈ ఆర్థిక సంవత్సరంలో 341 కోట్ల రూపాయలను బడ్జెట్ను కేటాయించిందని, సబ్ ప్లాన్ నిధులు త్వరలో విడుదలవుతాయన్నారు ఉపాధి పథకం కింద 10 లక్షల రూపాయల లోపు స్విఫ్ట్ లేదా డిసైర్ కార్లను నిరుద్యోగ యువతీ యువకులకు అందజేయాలని ప్రతిపాదించామన్నారు. అలాగే 4 వేల ఆటోలను కూడా మంజూరు చేస్తామన్నారు. ఇందులో కేంద్ర ప్రభుత్వం 1లక్ష రూపాయలు, రాష్ట్ర ప్రభుత్వం 50 వేల రూపాయలు నేరుగా సబ్సిడీ అందిస్తోందన్నారు. లబ్ధిదారులు కేవలం 15 వేల రూపాయలు చందా కడితే చాలని మిగతా మొత్తం బ్యాంకు రుణంగా అందజేస్తుందన్నారు. గత ఐదేళ్లలో ఎస్సీలు అభివృద్ధి చెందాలంటే ఏ ఒక్క పథకం లేదన్నారు. కార్లు కొనుగోలు చేశాక ఓలా, మాక్స్ వంటి వాటికి బాడుగకు వినియోగించవచ్చన్నారు. 5 కోట్ల రూపాయలతో ఒక కంపోనెంట్ తెచ్చామని అందులో 5 కంపోనెంట్స్ ఉన్నాయని నిరుద్యోగ యువతీ యువకులకు కార్లను నడపడంలో శిక్షణ ఇప్పించి లైసెన్సులు కూడా వచ్చేలా చేస్తామన్నారు. డిజిటల్ మార్కెటింగ్, పూల అలంకరణ, ఫార్మసిస్టు, 25 లక్షల రూపాయల వ్యయంతో విద్యుత్ వాహనాల చార్జింగ్ పాయింట్లు విజయవాడ, విశాఖపట్నం,తిరుపతి వంటి పట్టణాలలో ఏర్పాటు అయ్యేలా చూస్తామన్నారు. షెడ్యూల్ కులాల వర్గీకరణ ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. వర్గీకరణ కోసం ఆయన ఎంతగానో కృషి చేశారని సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాలను ఏబీసీ కేటగిరీలుగా వర్గీకరించిందన్నారు. ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చ ట్టా ని 1989లో నుంచి ఉందని ఆ చట్టాన్ని గత ఐదేళ్లలో గత ప్రభుత్వం ఫాస్ట్ ట్రాక్ లో పెట్టి గట్టిగా అమలు చేసి ఉంటే అత్యాచారాలు నిరోధించే అవకాశం ఉండేది అన్నారు కృష్ణా జిల్లాలోని ఎస్ ఎన్ గొల్లపాలెం లో 2017-18 సంవత్సరంలో భూమి కొనుగోలు పథకం కింద 25 ఎకరాలను సేకరించి 32 మంది లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఉన్నతి పథకం కింద 2.10 కోట్ల రూపాయల వ్యయంతో 152 యూనిట్లను మంజూరు చేసిందని అందులో కృష్ణా జిల్లాలో 70 యూనిట్లు, ఎన్టీఆర్ జిల్లాలో 82 యూనిట్లు ఉన్నాయన్నారు. అందులో 50వేల రూపాయలను లబ్ధిదారులకు నేరుగా సబ్సిడీ అందించామన్నారు. జిల్లాలో 26 షాపింగ్ కాంప్లెక్స్ లు ఉన్నాయని, అందులో 130 షాపులు ఉన్నాయని, వాటిలో 74 పనిచేస్తున్నాయని 56 పనిచేయడం లేదని, శిథిలావస్థలో ఉన్న షాపులను పునరుద్ధరించేందుకు 1.50 కోట్ల రూపాయల వ్యయంతో అంచనాలు సిద్ధం చేశారని త్వరలో తగిన చర్యలు తీసుకుంటామన్నారు. 2014-19 లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఐదు సంవత్సరాల కాలంలో 7 లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ ఎస్సీల సంక్షేమం కోసం కేటాయించి అందులో 40 వేల కోట్ల రూపాయలను ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు ఇచ్చారన్నారు. గత వైసిపి ప్రభుత్వం 9.50 లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ను కేటాయించి 30 వేల కోట్ల రూపాయల సబ్ ప్లాన్ నిధులు ఇచ్చినట్లే ఇచ్చి పక్కదారి పట్టించారన్నారు.ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ వెంట ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ వాసం మునయ్య, పలువురు షెడ్యూల్ కులాల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## బైకుల్లో పెట్రోల్ మాయం

**కంచికచర్ల మార్చి 25 మేజర్ న్యూస్ :** ఇంటి ముందు పెట్టిన బైకుల్లో పెట్రోల్ గుర్తు తెలియని వ్యక్తులు మాయం చేస్తున్నారు. అర్ధరాత్రి సమయంలో అదును చూసుకొని ఇళ్ల ముందు పెట్టిన ద్విచక్ర వాహనాలను తీసుకు వెళ్లటం లేక పెట్రోల్ దొంగతనం చేయటం జరుగుతుందని స్థానిక అంబేద్కర్ కాలనీవాసులు వాపోతున్నారు. స్థానికంగా ఉన్న ప్రధాన సమస్య ప్రతి ఇంట్లోనూ ద్విచక్ర వాహనాలు నిలుపుదల చేసే ఖాళీ ప్రదేశాలు లేకపోవడం విశేషం. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఇంటికి ఒక బైకు ఉండటం ప్రధాన విషయం. ఇంట్లో బైక్ పెట్టుకునే ప్లేస్ లేక రోడ్డు పక్కనే పార్కింగ్ చేసి ఇంటి గేట్లు వేసుకుని రాత్రి సమయంలో నిద్రించడం సహజం గా జరుగుతుంది. ఇదే అదనుగా కొందరు బైకులు మాయం చేయడం అవకాశం కుదరకపోతే పెట్రోల్ దొంగలించడం వంటి చర్యలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. ఈ విషయమై ఆయా కాలనీలవాసులు రాత్రి సమయంలో నిద్రించకుండా పహారా కాయాల్సి వస్తుంది. స్థానిక పోలీస్ వారు తక్షణమే నిగ ఏర్పాటు చేసి మరిన్ని అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## మట్టి తరలిస్తున్న టిప్పర్లు సీజ్



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** మండలంలోని గోపాలపురం గ్రామ గ్రామంలో అక్రమంగా మట్టి తరలిస్తున్న లారీలు, నలుగు రు వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై చల్లా కృష్ణ తెలిపారు. మంగళవారం తెల్లవారుజామున గోపాలపురం గ్రామ సమీపంలో అక్రమంగా మట్టి తరలిస్తున్నారని సమాచారం తెలియడంతో ఎస్సై తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని మట్టి తరలిస్తున్న మూ డు టిప్పర్లను సీజ్ చేసి స్టేషన్కు తరలించారు. మట్టి అక్రమ రవాణాకు కారకుడైన గోపాలపురం గ్రామ సర్పంచ్ కోలా శ్రీను, టిప్పర్ డ్రైవర్లు బత్తుల శ్రీనివాస్, వేములకొండ శ్రీనివాస్,మాలవత్ కిషోర్ అనే వ్యక్తులపై వాల్టా యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై చల్లా కృష్ణ తెలిపారు.

## జిల్లా కర్రసాము అసోసియేషన్ అధ్యక్షునిగా సింహాద్రి పవన్



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా కర్రసాము అసోసియేషన్ అధ్యక్షునిగా అవనిగడ్డ కు చెందిన జనసేన పార్టీ నాయకుడు సింహాద్రి పవన్ (ఎస్.పీ) ఎన్నికయ్యారు. నేటి యువతరం, విద్యార్థులకు ప్రాచీన కళ కర్రసాము నేర్పించేలా సంఘం కృషి చే యాలని, కర్ర సాము పట్ల ఆసక్తి రేకెత్తించేలా, నేర్చు కోవాలనే తపన పెంపొందించాలనే ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సూచన మేరకు ఈ అసోసియేషన్ ఏర్పాటు చేశారు. కర్రసాము అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా సింహాద్రి పవన్‌తో పాటు మరో ఆరుగురితో నూతన కార్య వర్గం ఏర్పాటు చేసినట్లు సంఘం వారు చెప్పారు.

## నయనానందకరంగా స్వామివారి శాంతి కల్యాణం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పులిగడ్డ గ్రామంలో కొలువై ఉన్న అలివేలు మంగ సమేత వెంకటేశ్వర స్వామి వారి శాంతి కళ్యాణం నయనానందకరంగా జరిగింది. మంగళవారం శ్రావణ నక్షత్రాన్ని పురస్కరించుకొని ఆలయ అర్చకులు స్వామివార్లకు వేకువ జామునే ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. స్వామివారి శాంతి కళ్యాణం తిలకించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు.స్వామివారి శాంతి కళ్యాణం తిలకించి తీర్థ అన్న ప్రసాదాలను స్వీకరించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో 4,000 మంది భక్తులు అన్న ప్రసాదాలను స్వీకరించారు. భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ కమిటీ స్వయంగా పర్యవేక్షించారు,

## 28న అవనిగడ్డలో జాబ్ మేళా

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** నైపుణ్యాల అభివృద్ధి, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతకి ఉద్యోగ అవకాశాలు కల్పించే అందుకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 28వ తేదీ శుక్రవారం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఏపీ ఎస్ ఎస్ డి సి సంస్థ జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డాక్టర్ పి నరేష్ కుమార్ తెలిపారు. ఈ జాబ్ మేళాలో ముత్తూట్ మనీ లిమిటెడ్ కెవెల్ గ్రూప్ వంటి ప్రముఖ కంపెనీలు పాల్గొంటున్నాయని, ఉపాధి అధికారి డి విక్టర్ బాబు తెలిపారు. ఈ కంపెనీలో గల ఉద్యోగాలకు టెన్త్. ఇంటర్. డిగ్రీ, పీజీ పూర్తి చేసిన 19 నుండి 30 సంవత్సరాలలోపు యువతి యువకులు అర్హులని ఎంపికైన వారికి ఆసక్తికరమైన వేతనంతో పాటు ఇతర సౌకర్యాలతో కూడిన ఉద్యోగ అవకాశాలు కలవు అన్నారు. మార్చి 28న నిర్వహించే జాబ్ మేళా కు హాజరైన అభ్యర్థులకు ఇంటర్వ్యూ నిర్వహించడం ద్వారా ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నట్లు చెప్పారు. ఈ మేళకు రెజ్యూమ్ తో పాటు బయోడేటా, ఆధార్, పాన్ జిరాక్స్ కాపీలతో రావాలని అన్నారు. మరిన్ని వివరాలకు6300618985 కానీ 7995534572 నెంబర్లను సంప్రదించాలని అన్నారు.

# రైతులు మార్కెట్లో డిమాండుకు అనుగుణమైన పంటల సాగుపై దృష్టి పెట్టాలి

### అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్





**మోపిదేవి మేజర్ న్యూస్:** రైతులు మార్కెట్లో డిమాండుకు అనుగుణమైన పంటల సాగుపై దృష్టి పెట్టాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కోరారు. బుధవారం మోపిదేవి మండలం వెంకటాపురంలో ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయ అనుబంధ కృషి విజ్ఞాన కేంద్రం - ఘంటసాల ఆధ్వర్యంలో కిసాన్ మేళా నిర్వహించారు. షెడ్యూల్ కులాల ఉప ప్రణాళికలో భాగంగా వేసవిలో వివిధ పంటల పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల్లో ప్రకృతి వ్యవసాయం ద్వారా ఉత్పత్తి అయ్యే ఆహార ధాన్యాల పట్ల ఆసక్తి పెరుగుతోందన్నారు. అధిక మోతాదులో రసాయనాలు, క్రిమిసంహారక మందులు వినియోగించి పండించే పంటల పట్ల ప్రజల్లో కొంత విముఖత వస్తోందని, ఈ నేపథ్యంలో ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే పంటలకు ప్రాధాన్యత పెరుగుతోందన్నారు. రైతులు క్రిమిసంహారక మందులు, రసాయనిక ఎరువుల వినియోగం తగ్గించి సహజసిద్ధంగా భూసారం పెంచుకునే ప్రయత్నం చేయాలన్నారు. కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు ఈ అంశంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు తెలిపారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే ఉత్పత్తులకు, చిరు ధాన్యాలకు మార్కెట్లో డిమాండ్ క్రమేపి పెరుగుతోందన్నారు. ప్రజల్లో ఆరోగ్యం పట్ల పెరిగిన శ్రద్ధ కారణంగా మార్కెట్లో ఈ మార్పు వచ్చిందన్నారు. ఈ అంశాలు దృష్టిలో ఉంచుకుని రైతులు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రైతులకు కూటమి ప్రభుత్వ హామీ అమలులో భాగంగా అన్నదాత సుఖీభవ పథకం అమలుకు రాష్ట్ర బడ్జెట్టులో నిధులు కేటాయించారని త్వరలో పథకం అమలు చేస్తారని తెలిపారు. రైతులకు మేలు చేసే అంశాలు, రైతుల సమస్యలు పరిష్కరించే అంశాలపై తమ కూటమి ప్రభుత్వం వేగంగా స్పందిస్తోందని తెలిపారు. గత ఐదేళ్ల వైసీపీ పరిపాలనలో పూర్తిగా నిర్లక్ష్యానికి గురై కనీసం మరమ్మతులకు నోచుకోని పంట కాలువలు డ్రైనేజీలు, లాకుల గేట్లు కూటమి ప్రభుత్వంలో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. అవనిగడ్డ నియోజకవర్గంలో రూ.12 కోట్లతో సాగు రంగానికి అవసరమైన అభివృద్ధి పనులు చేస్తున్నట్లు తెలిపారు. తీర గ్రామాల్లో ఔట్ ఫాల్ స్లూయిజులను రూ.38 కోట్లు నాబార్డ్ నిధులతో పునర్ నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వంలో పట్టిసీమ నిర్మాణం ద్వారా సీఎం చంద్రబాబు గోదావరి జలాలు కృష్ణా డెల్టా పరిధిలోని రైతులకు అందించి పంటలు కాపాడారని తెలిపారు. అటు అనావృష్టితో పాటు ఇటు అతివృష్టి వచ్చినా రైతులకు కలిగే నష్టాన్ని గణనీయంగా తగ్గించేందుకు నియోజకవర్గంలో పంట కాలువలు, డ్రైనేజీలు పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం డీపీఎం పార్థసారధి మాట్లాడుతూ వేసవిలో నవ ధాన్యాలు సాగు చేయాలని కోరారు.

రైతులు పచ్చిరొట్ట పైరులకు బదులుగా తొలకరి ముందు పంట వైవిధ్యం జీవ వైవిధ్యం సాధన కోసం వేరు వ్యవస్థ బలపడేందుకు అనువైన నవ ధాన్యాల సాగు చేయాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రావి దుర్గావాణి, టీడీపీ మండల అధ్యక్షులు నడకుదుటి జనార్ధన రావు, సర్పంచ్ తుమ్మా సోములమ్మ, మాజీ ఏఎంసీ చైర్మన్ తుమ్మల చౌదరి బాబు, ఏడీఏ జయప్రద, ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ డీ.సుధారాణి, కేవీకే సస్యరక్షణ, సస్య పోషణ, ఉద్యానవన, విస్తరణ, గృహ విజ్ఞాన శాస్త్రవేత్తలు డాక్టర్ రేవతి, డాక్టర్ మంజువాణి, డాక్టర్ వెంకటలక్ష్మి, డాక్టర్ నవీన్, డాక్టర్ కృష్ణవేణి, ఏఓ హెప్సిబా, హెచ్ఓ రమేష్, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్ర విద్యార్థినులు ఏర్పాటు చేసిన పలు వ్యవసాయ సాగు విధానాల స్టాల్స్ ఎమ్మెల్యే పరిశీలించారు.

## ఆర్థిక బాధలతో లారీ డ్రైవర్ ఆత్మహత్య



**గుడివాడ, మేజర్ న్యూస్:** ఆర్థిక బాధలతో ఉరివేసుకొని ఒక యువకుడు మృతి చెందిన సంఘటన గుడివాడ పట్టణం డ్రైవర్స్ కాలనీలో చోటుచేసుకుంది. గుడివాడకు చెందిన రసూల్(34) అనే లారీ డ్రైవర్ ఆర్థిక బాధలతో సోమవారం మధ్యాహ్నం ఉరి వేసుకొని చనిపోయినట్లు పోలీసులు తెలిపారు. మధ్యాహ్నం భార్య కుటుంబ సభ్యులు వేరే పని మీద బయటకు వెళ్లడంతో రసూల్ తన ఇంటిలోనే ఉరివేసుకొని చనిపోయాడన్నారు. ఇంటికి వచ్చిన కుటుంబ సభ్యులు అతడిని గుడివాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే చనిపోయినట్లు నిర్ధారించారు. ఈ విషయమై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## 31 లోపు ఆస్థి పన్ను బకాయిలు చెల్లించండి

### పురపాలక శాఖ అడిషనల్ డైరక్టర్ అనురాధ

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఆస్థి పన్ను బకాయిలు ఈ నెల 31 లోపు చెల్లించాలని, గడువు లోపు ఒకే సారి ఏకమొత్తంలో చెల్లించిన వారికి వడ్డీలో 50 శాతం రాయితీని కల్పిస్తున్నట్లు పురపాలక శాఖ అడిషినల్ డైరక్టర్ సి. అనురాధ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని పురపాలక సంఘాలు, నగరపాలక సంస్థల్లో ఇంటిపన్ను, ఖాళీ స్థలాలపై పన్నులు సకాలంలో అనగా మొదటి అర్ధ సంవత్సరానికి జూన్, రెండవ అర్ధసంవత్సరానికి డిసెంబర్ లోపు పన్ను చెల్లించని వారు 2శాతం వడ్డీ తో చెల్లించాల్సి ఉంటుందన్నారు. అయితే పన్ను చెల్లింపుదారుల నుండి వచ్చిన విజ్ఞప్తుల మేరకు, పురపాలక సంఘాలలో పేరుకుపోయిన పన్ను బకాయిల వసూళ్లు మెరుగుపరుచుటకు, ఆస్థి పన్ను, ఖాళీ స్థలంపై పన్నులు ఈ నెల 31లోపు ఏకమొత్తంలో ఒకే సారి చెల్లించిన వారికి వడ్డీపై 50 శాతం రాయితీ అందిస్తున్నట్లు తెలిపారు. కావున పన్ను చెల్లింపుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# డీఎస్సీ నోటిఫికేషన్ తక్షణమే ప్రకటించకపోతే ఆందోళనలు తీవ్రతరం చేస్తాం






**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మెగా డీఎస్సీ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి రామన్న డిమాండ్ చేశారు. మంగళవారం డీఎస్సీ కోచింగ్ కు ప్రసిద్ధి చెందిన అవనిగడ్డలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ తక్షణమే విడుదల చేయాలని కోరుతూ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. రాష్ట్రంలో డీఎస్సీ అభ్యర్థుల పరిస్థితి పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్టు అయిందని కూటమి ప్రభుత్వాన్ని నమ్మి ఓటు వేసిన పాపానికి నిరుద్యోగులను నట్టేట ముంచిందని, తక్షణమే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని కూటమి ప్రభుత్వాన్ని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి. రామన్న విమర్శించారు. స్థానిక గ్రంథాలయం నుంచి ప్రధాన వీధిలో వందలాది మంది నిరుద్యోగులతో భారి ర్యాలీ నిర్వహించారు. అనంతరం రాజీవ్ గాంధీ సెంటర్లో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు వై. రాము అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రామన్న మాట్లాడుతూ అవనిగడ్డలో చేస్తున్న శాంతియుత ఆందోళన కూటమి ప్రభుత్వానికి ఒక ట్రైలర్ మాత్రమే డీఎస్సీ అభ్యర్థుల పట్ల ఇదే నిర్లక్ష్యం చేస్తే రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అదిగో డీఎస్సీ ఇదిగో డీఎస్సీ అంటు నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి పెట్టిన మొదటిసంతకానికే దిక్కు లేకపోతే నిరుద్యోగులు ఎవరిని అడగలో చెప్పాలన్నరు. గత ఏడు సం.లుగా ఒక డీఎస్సీ ఇవ్వలేదని నిరుద్యోగులు కోచింగుల చుట్టూ తిరిగి కాళ్లు అరిగెలా తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్క పక్క డబ్బులు పోగొట్టుకోని మరోవైపు సమయాన్ని వృథా చేసుకోని చివరికి ఆత్మహత్యలు చేసుకుంటున్న ప్రభుత్వానికి పట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కుంటి సాకులు చెప్పడం మాని నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రశ్నించాడానికే పుట్టిన పవన్ కళ్యాణ్ నోరు ఎందుకు ముగబోయిందో చెప్పాలన్నరు. పదవులు కోసం, అధికారం కోసం ఇలాంటి నాటకాలు ఎవరు నమ్మరు అని అన్నారు. యువతను తప్పుదోవ పట్టించేందుకు మతోన్మాదాన్ని రెచ్చగొట్టే నీచమైన రాజకీయాలు ఆంధ్రప్రదేశ్ లో చెల్లవు అని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల ఈ అకాడమీలోనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు, డీఎస్సీ అభ్యర్థులు, జెవిసి నాయకులు పాల్గొన్నారు.

# వాడీవేడిగా వీఎంసీ కౌన్సిల్



(మొదటిపేజీ తరువాయి)

ఆ రోడ్డుకు రంగా పేరు పెట్టాలని ఆమోదించినా ఇప్పటికీ అమలు కాలేదని టీడీపీ కార్పొరేటర్లు ఆరోపించారు. ఈసమయంలో జాస్తి సాంబశివరావు మాట్లాడుతూ సింగినగర్ లోని మరొక రోడ్డుకు ఎమ్మెల్యే పేరు పెట్టాలని ప్రతిపాదించడంతో అడ్డు తగిలిన వైసీపీ కార్పొరేటర్లు ప్రతి రోడ్డుకు పేర్లు పెట్టుకుంటే ఎలా అంటూ విరుచుకుపడ్డారు. ఈసమయంలో జాస్తి సాంబశివరావు ఎన్టీఆర్ యూనివర్శిటీకి వైఎస్ఆర్ పేరు పెట్టలేదా అని ప్రశ్నించగా అడ్డుతగిలిన వైసీపీ కార్పొరేటర్ ఎన్టీఆర్ పేరుతో జిల్లా పెట్టింది వైసీపీ హయాంలో జగన్మోహన్ రెడ్డి అని ఎదురుదాడి దిగడంతో వైసీపీ, టీడీపీ కార్పొరేటర్ల మధ్య రగడతో కౌన్సిల్ ఒక్కసారిగా హీటెక్కింది. దీంతో మేయర్ రాయన భాగ్యలక్ష్మి జోక్యం చేసుకొని ట్రాఫిక్ కమిటీ కి సిఫార్సు చేశారు.



## దోమల బెడదపై అధికారులు వైఫల్యం చెందారు

### అధికారులపై అధికార, ప్రతిపక్ష కార్పొరేటర్లు ఆగ్రహం



దోమలు బెడదతో నగరవాసులు నరకం అనుభవిస్తున్నారని నివారణ చర్యలు తీసుకోవడంలో అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారని అధికార , ప్రతిపక్ష కార్పొరేటర్లు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు . నగరంలోని 64 డివిజన్ల లో చంటి బిడ్డలు నుంచి వృద్దులు సైతం అనారోగ్య పాలువుతున్నారని. రాత్రి సమయాల్లో దోమల కంటి మీదా కునుకు లేకుండా చేస్తున్నాయిని తెలిపారు . నగరవాసులు దోమలతో అల్లాడిపోతున్నారని అవేదన వ్యక్తం చేస్తున్నారు. దోమలు నివారణకు చల్లే పిచికారి ఏ మాత్రం పనిచేయడం లేదని, సిబ్బంది దోమలు పెరగడానికి పిచికారి చల్లతున్నారో అర్థం కావటం లేదని కార్పొరే టర్లు పెదవి విరిచారు..డివిజన్లలో పర్యటిస్తుంటే ప్రజలు మాపై తిరుగుబాటు యుద్ధం చేస్తున్నారుని కార్పొరేటర్లు అవేదన వ్యక్తం చేశారు. దోమలు బెడదతో నివారణకు ప్రత్యేక డ్రైవ్ లు నగరవాసులకు రక్షణ కల్పించాలని మేయర్ రాయిన భాగ్యలక్ష్మి కమీషనర్ ధాన్యచంద్ర ను అదేశించారు..

## కుక్కల సమస్యపై జంతు ప్రేమికులతో కౌన్సిల్ చర్చ

కుక్కల సమస్యపై కౌన్సిల్ అట్టుడికింది. అధికార, ప్రతిపక్ష కార్పొరేటర్లు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జంతు ప్రేమికులను కౌన్సిల్ కు పిలిపించి ప్రశ్నించారు. అయితే జంతు ప్రేమికులు కుక్కలకు వ్యాక్సిన్ సరిగా వేయడం లేదని, ఒక్ ప్రాంతం నుంచి తీసుకెళ్ళి వ్యాక్సిన్ వేసిన తర్వాత మరొక ప్రాంతం వద్ద వదిలేస్తున్నారని కౌన్సిల్ కు వివరించారు. దీంతో కార్పొరేటర్లు నగరంలో చాలా మంది ప్రజలు, చిన్న పిల్లలు కుక్కలతో ఇబ్బందులు పడుతున్నారని జంతు ప్రేమికులకు వివరించినా సరైన సమాధానం రాకపోవడంతో మరొక సారి జంతు ప్రేమికులతో కుక్కల బెడదపై సమావేశం నిర్వహించాలని మేయర్ రాయన భాగ్యలక్ష్మి తీర్మానించారు.

## ఐజిఎంసి స్టేడియం అభివృద్ధి పై చర్చ

ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం అభివృద్ధికి ఎట్టకేలకు అధికార, ప్రతిపక్ష పార్టీలు సానుకూల నిర్ణయానికొచ్చాయి. ఇందిరాగాంధీ స్టేడియంను శాప్ అడుగుతుందని దీనికి 40 కోట్లు వెచ్చిస్తారని, 2027లో జాతీయ, అంతర్జాతీయ క్రీడలు నిర్వహించడానికి శాప్ నిర్వహిస్తుందని, మున్సిపల్ కమిషనర్ ధ్యాన్ చంద్ కౌన్సిల్ కు వివరించారు. అయితే ఇతర క్రీడలకు సరైన ప్రాతినిధ్యం కల్పించాలని కార్పొరేటర్లు కోరారు. అదేవిధంగా శాప్ కు స్టేడియం ను అప్పగించినా యాజమాన్యం మునిసిపల్ కార్పొరేషన్ చేతిలోనే ఉండాలని కోరారు. అలాగే శాప్ కు అప్పగిస్తే ఫుట్ బాల్ కోర్టు, మిగిలిన క్రీడలకు, వాకింగ్ ట్రాక్ లు కూడా సిద్ధం చేస్తారని కమిషనర్ చెప్పారు. అలాగే ఎన్ని సంవత్సరాల వరకూ యస్ఏపీకి ఇవ్వాలి అనేది తేల్చాలన్న మేయర్ కమిషనర్ ను ప్రశ్నించారు. శాప్ కు అప్పగిస్తే కనుక స్టేడియంలో ఎటువంటి ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించకూడదని కార్పొరేటర్లు పట్టుబట్టారు. శాప్ కు అప్పగించిన తర్వాత ఎలాంటి ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించరని కమిషనర్ వివరణ ఇచ్చారు. అలాగే ఇందిరాగాంధీ స్టేడియం ను అభివృద్ధి చేసి మరొక ఫ్లోర్ కూడా సిద్ధం చేస్తారన్నారు. వీఎంసీ భాగస్వామ్యం కూడా ఉండేలా తీర్మానించాలని కోరారు కార్పొరేటర్లు. ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియం యస్ఏపీకు ఇవ్వడం పై నిబంధనలతో కూడిన ప్రతిపాదన సిద్ధం చేయాలని కమీషనర్ ను కౌన్సిల్ కోరింది.

## టిడ్కో ఇళ్ళపై ..

నగర పాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశం ప్రారంభమైంది. ప్రశ్నోత్తర సమయంలో సిపిఎం ఫ్లోర్ లీడర్ సత్య బాబు ఎపి టిడ్కో పి.యం.ఎ.వై., పథకం ద్వారా నిర్మించిన 6576 నివాస గృహాలు అర్హులైన లబ్దిదారులకి ఎప్పటిలోగా కేటాయించి అప్పగిస్తారు అని ప్రశ్నించారు . దీనికి సమాధానంగా నగర పాలక సంస్థ కమిషనర్ మాట్లాడుతూ నగరములో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకము కింద ఎ.పి.టిట్కో సంస్థ ద్వారా చేపట్టిన గృహ నిర్మాణములు వివిధ దశలలో ఉన్నయని మొత్తము 6576 ఇళ్లకు గాను 2448 ఇళ్ళు మే 2025 నాటికి పూర్తిస్థాయిలో పూర్తిచేసి లబ్దిదారులకు అందచేయటము జరుగుతుందని చెప్పారు. మిగిలిన 4128 ఇళ్ళు నిర్మాణ పనులు వివిధ దశలో జరుగుచున్నవని, వీటిని డిసెంబర్ 2025 నాటికి పూర్తి చేయటం జరుగుతుందన్నారు . లబ్దిదారుల ముందస్తు చెల్లించవలసిన వాటాకు సంబంధించి రూ.23.04 కోట్ల లబ్దిదారుల వాటా రావలసి ఉండగా ఇప్పటి వరకు లబ్దిదారుల నుండి రూ.19.85 కోట్ల రూపాయలు మునిసిపల్ కమిషనర్ కార్యాలయము వారు వసూలు చేయడం జరిగిందని కమీషనర్ ధాన్యచంద్ర స్పష్ట చేశారు.

## తోపుడు బండ్ల పై స్వల్ప చర్చ



విజయవాడ నగరంలో తోపుడు బండ్లు, వీధి వ్యాపారుల మొబైల్ ఫుడ్ వ్యానుల నిర్ధేశిత ప్రాంతాలు కాకుండా ఇష్టానుసారంగా పెట్టడం అనే అంశాన్ని మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో కార్పొరేటర్లు లేవనేత్తారు... కార్పొరేటర్లు లేవనెత్తిన అంశం పై మున్సిపల్ కమిషనర్ ధాన్యచంద్ర సమాధానం ఇస్తూ నగర వ్యాప్తంగా 7 వేల మంది చిరు వ్యాపారులు ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. వీరందరిని సక్రమంగా వ్యాపారులు నిర్వహించుకోవాలంటే కార్పొరేషన్ ద్వారా వారికి ప్రత్యేక గుర్తింపు కార్డులు ఇవ్వటం కోసం ప్రత్యేక కమిటీ కావాల్సి వేస్తోందని దినికి అధికారులతో కార్పొరేటర్లు ఆమోదించాలని కమీషనర్ తెలిపారు... కమీటి తుది నిర్ణయం మేరకే వ్యాపారులు వ్యాపారం చేయడానికి అనుమతి ఉంటుందంటున్నారు..చిరు వ్యాపారుల పై సమగ్రమైన ప్రణాళిక సిద్ధం చేస్తామని కౌన్సిల్ సమావేశంలో కమీషనర్ స్పష్టం చేశారు...









# రోజూ గుప్పెడు బాదంతో చక్కని ఆరోగ్యం



## న్యూట్రిషియన్, వెల్‌నెస్ కన్సల్టెంట్ శీలా కృష్ణస్వామి

**విజయవాడ, మేజర్ న్యూస్ :** రోజూ ఆహారంలో గుప్పెడు బాదం తీసుకుంటే చక్కని ఆరోగ్యం సొంతమవుతుందని ప్రముఖ న్యూట్రీషియన్, వెల్‌నెస్ కన్సల్టెంట్ శీలా కృష్ణస్వామి అన్నారు. కాలిఫోర్నియాలోని బాదం పప్పు బోర్డ్ ఆధ్వర్యాన విజయవాడలోని హోటల్ వివంతాలో మంగళవారం 'రోజుకు ఒక గుప్పెడు బాదం పప్పులు-నేటి వేగవంతమైన జీవనశ్కెలిలో ఆరోగ్యానికి తోడ్పడటానికి సహజ విధానం' అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. శీలా కృష్ణస్వామితోపాటు సంస్థ వ్యవస్థాపకురాలు, ప్రముఖ మోడల్ ప్రజ్ఞా అయ్యగారి, పలువురు ప్రముఖులు పాల్గొని సందేశం ఇచ్చారు. ప్రస్తుత వేగ వంతమైన జీవన విధానంలో సమతుల్య ఆహారం ఆవశ్యకతను వివరించారు.

శీలా కృష్ణస్వామి మాట్లాడుతూ సమతుల్య ఆహారం తీసుకోకపోవడం వల్ల మధుమేహం, గుండెజబ్బులు, ఊబకాయం వంటి జీవనశ్కెలి వ్యాధులు పెరుగుతున్నాయని తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనా ప్రకారం ఈ జీవన శ్కెలి వ్యాధుల కారణంగా ప్రతి సంవత్సరం భారతదేశంలో ఆరు మిలియన్ల మంది ప్రాణాలు కోల్పోతున్నారని చెప్పారు. మన దేశంలో 2030 నాటికి ఆరు ట్రిలియన్ల మందిని దీర్ఘకాలిక అనారోగ్యాలతో బాధపడే ప్రమాదం ఉందని తెలిపారు.

ఈ క్రమంలో సమతుల్య ఆహారం కోసం బాదం వంటి సహజ ఆహార పదార్థాలను తీసుకోవాలని సూచించారు. డ్రై ఫ్రూట్స్‌లో రారాజు అయిన క్యాలిఫోర్నియా బాదంలో ప్రోటీన్స్, ఆరోగ్యకరమైన కొవ్వులు, మెగ్నీషియం, క్యాల్షియం, డ్కెటరీ ఫైబర్, జింక్ వంటి 15 రకాల పోషకాలు సమృద్ధిగా ఉంటాయని వివరించారు. వీటిని తినడం వల్ల రక్తంలో చెక్కర నియంత్రణలో ఉంటుందని, బరువు తగ్గుతారని, రోగ నిరోధక శక్తి పెంచుతుందని, చెడు కొలెస్ట్రాలను తగ్గించి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయని చెప్పారు. అందువల్ల బిజీ జీవితంలో ప్రతి ఒక్కరూ అల్ట్రా ప్రాసెస్డ్ స్నాక్స్‌కు బదులుగా బాదం వంటి సహజ ఆహార పదార్థాలను తీసుకోవాలని సూచించారు. ప్రజ్ఞ అయ్యగారి మాట్లాడుతూ బాదం తినడం వల్ల చర్మసౌందర్యం కూడా మెరుగుపడుతుందని, ఒక మోడల్‌గా తాను అనుభవపూర్వకంగా ఈ విషయాన్ని గుర్తించానని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆర్‌జే సౌజన్య సంధానకర్తగా వ్యవహరించారు.

## సమగ్ర ఆరోగ్య సర్వేలో క్యాన్సర్ నివారణపై అవగాహన

### గుడ్లవల్లేరులో ఇంటింటికీ ఆరోగ్య, ఆశా కార్యకర్తలు



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** అంటువ్యాధులు కాని వ్యాధులు(నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్)ను గుర్తించే కార్యక్రమం గుడ్లవల్లేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఇంటింటికీ నిర్వహిస్తున్నారు. నేషనల్ హెల్త్ మిషన్, రాష్ట్ర ప్రభుత్వ వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలు సంయుక్తంగా 18 సం.లు నిండిన ప్రతి పౌరుడికి ఉచిత పరీక్షలు నిర్వహిస్తూ, గుండెజబ్బులు, మధుమేహం, దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధులు, రొమ్ము, నోటి, గర్భాశయ క్యాన్సర్‌లను గుర్తించే కార్యక్రమం చేపట్టారు. ఎన్ డి సి 3.0 సమగ్ర ఆరోగ్య సర్వేలో భాగంగా గుడ్లవల్లేరు ఆరోగ్య కార్యకర్త(ఏఎన్ఎమ్) ఈడే రమ ఆధ్వర్యంలో ఆశ కార్యకర్తలు కొనాల జ్యోతి, కనుకుర్తిపూడి చందనలక్ష్మి, పాగోలు సుధారాణి, వీరాబత్తిన విజయలక్ష్మి లు గుడ్లవల్లేరు-2 అంగన్వాడీ కేంద్ర పరిధిలో ఇంటింటికి వెళ్లి, 18 సం.లు నిండిన ప్రతి ఒక్కరికీ బిపి, సుగర్, హెమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. అదేవిధంగా ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంభిస్తూ, ప్రమాద కారకాలకు దూరంగా వుంటూ క్యాన్సర్ వ్యాధి దరి చేరకుండా నివారించుకోవడంపై కరపత్రాల ద్వారా అవగాహన చేస్తున్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త పి. సునీత, తదితరులు పాల్గొన్నారు

## బాలల చట్టాల గురించి అవగాహన సదస్సు



**నందిగామ, మార్చి 25, మేజర్ న్యూస్ :** పట్టణం శివారు అనాసాగరం మండల పరిషత్ పాఠశాలలో భేటీ బచావో బేటి పడావో కార్యక్రమం భాగంగా మంగళవారం కిషోర్ బాలికలకు పలు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జరిగిన సదస్సులో ఇన్చార్జి సిడిపిఓ కృష్ణకుమారి బాల్య వివాహాలు, బాలల హక్కులు చట్టాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి కిషోర్ బాలికలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ల కరుణ కుమారి వెంకట రావమ్మ తారాబి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బోరు ప్రారంభించిన చైర్మన్ కృష్ణకుమారి



**నందిగామ, మార్చి 25, మేజర్ న్యూస్:** స్థానిక శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య సహకారంతో 6 వ వార్డు పరిధిలో మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి నూతనంగా ఏర్పాటుచేసిన బోరు పాయింట్‌ను కొబ్బరికాయను కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏచూరి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి కాసర్ల లక్ష్మీనారాయణ, తెదేపా నాయకులు ఇమామ్ జానీ, ఆరో వార్డు నాయకులు ఇమామ్, యరగాని కోటేశ్వరమ్మ మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## కంచికచర్లలో పొలం పిలుస్తోంది

**కంచికచర్ల మార్చి 25 మేజర్ న్యూస్ :** స్థానిక రైతు భరోసా కేంద్రంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం వ్యవసాయ అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు పంట నమోదు అవశ్యకత,నేల సంరక్షణ గురించి వివరించారు.సబ్సిడీ అందుబాటులో ఉన్న వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు,రైతులకు సబ్సిడీ మీద తైవాన్ స్ప్రేయర్, ట్రాక్టర్ పరికరాలు గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో నందిగామ డివిజన్ వ్యవసాయ సహాయ సంచలకుల ఐ కే శ్రీనివాస్, మండల వ్యవసాయ ఆధికరి కె. విజయ్ కుమార్, గ్రామ వ్యవసాయ సహాయకులు హనీష్ పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్ :** రంజాన్ మాసం సందర్భంగా విజయవాడ టాప్ స్టార్ హాస్పిటల్ కానూరు వారి ఆధ్వర్యంలో మైలవరం నియోజకవర్గం లోని మైలవరం మండలం పొందుగల గ్రామంలో, గొల్లపూడి రూరల్ గుంటుపల్లి లోని ఖలీల్ భాయ్ ఫ్యామిలీ రెస్టారెంట్ వద్ద ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరాలకు విశేష స్పందన లభించింది. నిపుణుల పర్యవేక్షణలో షుగర్, మధుమేహము, రక్తపోటు, గుండెకు సంబంధించిన ఈసీజీ 2డి ఎకో, పరీక్షలు ఉచితంగా నిర్వహించి వారికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా టాప్ స్టార్ హాస్పిటల్స్ ఎండి తాతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ అనారోగ్య పరిస్థితులలో ఆర్థికంగా సతమతమవుతున్న పేద ప్రజలకు ఈ ఉచిత ఆరోగ్యశిబిరాల ద్వారా మధుమేహము, రక్తపోటు గుండె వ్యాధుల పట్ల, ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తున్నామని ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల అశ్రద్ధ చేయవద్దని ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించుకొని ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుకోవాలన్నారు. తీసుకునే ఆహారంలో పోషకాలతో కూడిన మంచి ఆహారం తీసుకోవాలని దురాలవాట్లకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. మా టాప్ స్టార్ హాస్పిటల్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో మరిన్ని ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి ఆరోగ్యం పట్ల ప్రజలలో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సునీత, జనరల్ మెడిసిన్, మహేశ్వరి, హరికృష్ణ, నర్సింగ్ సిబ్బంది, రత్నకుమారి మనోహర్ దాస్, ఖలీల్ భాయ్ రెస్టారెంట్ జనరల్ మేనేజర్ పూర్ణచంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కుమార్ రాజా





**పామర్రు మార్చి 25 మేజర్ న్యూస్ :** వేసవిలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం హర్షణీయమని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. నియోజకవర్గ కేంద్రమైన పామర్రు సెంటర్లో స్థానిక గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని మంగళవారం ఎమ్మెల్యే కుమార్ రాజా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. సేవాభావంతో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, సిబ్బందిని ఈ సందర్భంగా ఆయన అభినందించారు. నియోజకవర్గ పరిధిలోని పలు ప్రధాన గ్రామాలలో కూడా చలివేంద్రాల ఏర్పాటుకు సన్నాహం చేస్తామని చెప్పారు. చలివేంద్రం ప్రారంభోత్సవం కార్యక్రమం సందర్భంగా తొలి రోజున ఎమ్మెల్యే చేతుల మీదుగా మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జ్ తాడిశెట్టి నరేష్, కృష్ణా డెల్టా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, పార్టీ నాయకులు జన్ను శోభన్ బాబు, దాలిపర్తి ప్రసాద్, చాట్ల రమేష్, మంతెన రామాంజనేయులు, వీరంకి వెంకటేశ్వరరావు తదితరులతోపాటు ఎండిఓ కె.జ్యోతి, గ్రామపంచాయతీ కార్యదర్శి ఎ.సలీం, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999